




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 29-12-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 86 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## వివక్ష లేదు.. లంచాలకు తావులేదు

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి మిగిలిపోయిన వారికి మంగళవారం ఆయన నగదు జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని.. 9,30,809 మందికి వారి ఖాతాల్లో రూ. 703 కోట్లను జమచేస్తున్నామని తెలిపారు.

"గతంలో పథకాలకోసం ప్రజలు ఎదురుచూసేవారు. ఇప్పుడు ప్రజలనే నేరుగా వెతుక్కుంటూ పథకాలు వస్తున్నాయి. ఈ పథకాలు అమలు చేసేటప్పుడు మనం కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడ్డం లేదు. అర్హత ఉంటే చాలు, సంక్షేమ పథకాలు అందరికీ దక్కుతాయన్న కోణంలోనే ప్రతి అడుగూ వేస్తున్నాం. ఇంకా ఎక్కడైనా అర్హులైన ఉండి కూడా దరఖాస్తు చేసుకోలేకపోవడమో, అర్హత నిర్ధారణలో జరిగిన పొరపాట్లవలనో, నిర్ణీత సమయంలోగా దరఖాస్తు చేసుకోకపోవడంవల్లో, బ్యాంకు ఖాతాలు సరిగ్గా లేపోవడం వల్లో ఇలా ఏ కారణాలు అయినా సరే అర్హులందరికీ కూడా సంక్షేమ పథకాలు అందనట్టు అయితే అటువంటి వారు అందరూ కూడా మిస్‌కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని" సీఎం పేర్కొన్నారు.

**ఇది గొప్ప విప్లవాత్మక మార్పు:**

"గతంలో ప్రభుత్వాలు.. ఎలా కత్తిరించాలి.. అనిఆలోచించేవి. ఎవరూ మిగిలిపోకూడదు, అర్హులకు అందరికీ అందలాన్న తపన, తాపత్రయం ఈ ప్రభుత్వంలో ఉంది. దేశంలో తొలిసారిగా మిస్ అయిన వారికి కూడా ఒక అవకాశం ఇచ్చి, వారికి కూడా నెలరోజుల్లోపు దరఖాస్తులు చేసుకోమని చెప్పి, పరిశీలనలు చేసి వారిక్కూడా రావాల్సిన డబ్బును అందిస్తున్నాం. పెన్షన్‌లు, రేషన్‌కార్డులు, ఇతర పథకాల లబ్ధిదారులను తీసుకున్నా.. గత ప్రభుత్వంతో కంటే లబ్ధిదారుల సంఖ్యలో కాని, వారికి ఇస్తున్న మొత్తంలోగాని విపరీతమైన మార్పు ఉంది.

విప్లవాత్మకంగా ఈ మార్పునకు శ్రీకారం చుట్టడం జరిగింది. టీడీపీ హయాంలో పెన్షన్ల రూపంలో ఎన్నికలకు 2 నెలలముందు వరకూ కేవలం రూ.1000లు మాత్రమే ఇచ్చేవారు. అది కూడా ఎన్నికలకు 6 నెలలకు ముందు వరకూ కేవలం 39 లక్షలమందికి, నెలకు రూ.400 కోట్లు ఇచ్చేవారు. ఇవాళ 61లక్షల పెన్షన్లకు పెంచాం. పెన్షన్‌ను రూ.2250లకు పెంచాం. రూ.1450 కోట్లు నెలకు కేవలం పెన్షన్లకోసమే ఖర్చు చేస్తున్నాం. ఎవ్వరూ ఇబ్బంది పడకూడదని తెల్లవారుజామునే వాలంటీర్ వచ్చి గుడ్‌మార్నింగ్‌చెప్పి.. చేతిలో పెన్షన్ పెట్టబోతున్నారు. ఈ ఒకటో తారీఖు నుంచి రూ.2500కు పెంచబోతున్నాం.

గతంలో పథకాలను ఎగ్గొట్టేందుకు, లంచాలు గుంజేందుకు జన్మభూమి కమిటీలు పెడితే... గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి సోషల్‌ఆడిట్ ద్వారా అర్హులందరికీ న్యాయం ఇవాళ న్యాయం జరుగుతుంది. గతంలో ఆత్మాభిమానం చంపుకుని వృద్ధులు, వికలాంగులు పెన్షన్లకోసం తిరిగే వారు. వివక్ష లేకుండా, లంచాలకు తావు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తున్నాం. కోవిడ్ వల్ల ప్రభుత్వ రాబడి తగ్గినా, ఖర్చులు పెరిగినా పేదలకు అండదండలు అందించేందుకు మన ప్రభుత్వం అడుగులు

తరువాయి 2లో..

## సీఎం జగన్‌తో సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వి భేటీ



అమరావతి: ఫార్మాస్యూటికల్స్ రంగంలో పెద్ద కంపెనీల్లో ఒకటైన సన్ ఫార్మా రాష్ట్రంలో తయారీ ప్లాంట్‌ను నెలకొల్పడానికి ఆసక్తిగా ఉంది. దీనిలో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని క్యాంపు కార్యాయంలో కంపెనీ ఎండీ దిలీప్ సంఘ్వి కలిశారు. రాష్ట్రంలో ఫార్మాస్యూటికల్ రంగం ప్రగతి, సన్ ఫార్మా తయారీ యూనిట్‌ను నెలకొల్పడంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. పారిశ్రామిక ప్రగతికోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించారు.

అవకాశాలను వినియోగించుకోవాలని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. సమగ్రాభివృద్ధి ధ్యేయంగా తీసుకుంటున్న చర్యలనూ ముఖ్యమంత్రి వివరించారు. దీనిపై దిలీప్ సంఘ్వి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఫార్మాస్యూటికల్ రంగం ప్రగతి, సన్ ఫార్మా తయారీ యూనిట్‌ను నెలకొల్పడంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయని తెలిపారు. ప్లాంట్ ఏర్పాటు ప్రకటన రాష్ట్ర సమగ్రా భివృద్ధి, పర్యావరణ హిత విధానాలపై సీఎం ఆలోచనలు తనను ముగ్దుడ్ని చేశాయని సన్‌ఫార్మా అధినేత సంఘ్వి పేర్కొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాలు సంక్షేమ ఫలాలు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాలు సంక్షేమ ఫలాలు అందించటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డా మల్లికార్జున, జీ వీ ఎం సి కమీషనర్ లక్ష్మీ శ, నగర మేయర్ జి హరి వెంకట కుమారి, ఎం పీ జీ మాధవి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నెడ్కాప్ చైర్మన్ కే కే రాజు,జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దేశంలోనే ఎవరూ చేయని విధంగా నిరుపేదల క్షేమం కోసం కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి ఆస్కారం లేకుండా, పారదర్శకంగా పథకాలను అందిస్తూ ఆర్థికంగా చేయూతనిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎమల్లికార్జున మాట్లాడుతూ విశాఖ జిల్లాలో నవరత్నాలు బై అన్యువల్ ప్రోగ్రామ్ లో భాగంగా వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ సున్నా వడ్డీ, వైయస్సార్ వాహన మిత్ర, వైయస్సార్ కాపు నేస్తం, జగనన్న విద్యా దీవెన పథకాలకు సంబంధించి 37,235 మంది అర్హులైన లబ్ధిదారులకు 5684.25 లక్షల రూపాయలు నగదు మంజూరు అయినట్లు తెలిపారు.



## జగన్ పాలన బాగోలేదని మూడేళ్ల తర్వాత భాజపాకు గుర్తొచ్చిందా

### మంత్రి బొత్స సత్యనారాయణ



విజయవాడ (విజయభాను న్యూస్): రాష్ట్రంలో ఉనికిని కాపాడుకొనేందుకు భాజపా తాపత్రయపడుతోందని మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శిం చారు. మూడేళ్ల తర్వాత ఇప్పుడు జగన్ పరిపాలన బాగోలేదని గుర్తొచ్చిందా? అని ప్రశ్నించారు. ఏదైనా ఒక సమస్యపై ప్రత్యేకంగా సూచన చేస్తే స్వీకరిస్తాం తప్ప ఆ పార్టీ నేతలు ఇష్టానుసారం మాట్లాడితే ఎలా అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో నీతి అయోగ్ నివేదిక చూస్తే సరిపోతుందన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఏ స్థానంలో ఉన్నాయో చూసుకోవాలంటూ చురకలంటించారు. అలాగే, విభజన హామీలు ఎంత వరకు కేంద్రం నెరవేర్చిందో భాజపా చూసుకోవాలన్నారు.గత నాలుగురోజులగా బీజేపీ నేతలు ఇష్ట మొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆధ్వర్యంలోనే నీతి ఆయోగ్ రాష్ట్రాలకి ర్యాంకులు ఇచ్చిందని.. బీజేపీ పరిపాలిస్తున్న ఉత్తరప్రదేశ్ ఏ ర్యాంకులో ఉంది.. మన రాష్ట్రం ఏ ర్యాంకులో ఉందో చూసామన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రం ఎందుకు వెనుకబాటులో ఉందో ముందు దానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటిఎస్ అనేది స్వచ్ఛంద పథకం.. ఎవరిపై బలవంతం లేదని పదే పదే చెబుతున్నా తప్పుడు విమర్శలు చేస్తున్నారని మంత్రి బొత్స అన్నారు.

## 'ఉద్యోగులకు న్యాయం చేసే దిశగా చర్చలు'

తాడేపల్లి: పీఆర్సీ అంశానికి సంబంధించి కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వద్ద మరోసారి చర్చ జరిగినట్లు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఫైనాన్స్ అధికారులు కొన్ని ప్రతిపాదనలను సీఎం జగన్ ముందు ఉంచారని, సీఎం వాటిని పరిశీలిస్తున్నారని సజ్జల పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఉద్యోగులకు న్యాయం చేయాలని సీఎం జగన్ ఆలోచిస్తున్నారన్నారు. ఫిట్‌మెంట్, డీఏలు అన్నీ చర్చిస్తున్నారని, ఉద్యోగులకు న్యాయం చేసే దిశగా చర్చలు జరుగుతున్నాయి కాబట్టే కొంచెం ఆలస్యమవుతోందని సజ్జల తెలిపారు. త్వరలోనే పీఆర్సీపై సీఎం ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు.






## పర్వదినాల్లో సామాన్య భక్తులకే ప్రాధాన్యం

### జనవరి 1న, 13 నుంచి 22వ తేదీ వరకు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించం

### స్వయంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం.. స్పష్టం చేసిన టీటీడీ



తిరుమల: తిరుమలలో సామాన్య భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని జనవరి 1న, అలాగే వైకుంఠ పర్వదినాల సందర్భంగా జనవరి 13 నుంచి 22వ తేదీ వరకు స్వయంగా వచ్చే ప్రముఖులకు మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించడం జరుగుతుందని, ఆ రోజుల్లో దర్శనాల నిమిత్తం ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని టీటీడీ స్పష్టం చేసింది. జనవరి 13న వైకుంఠ ఏకాదశి, జనవరి 14న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా విచ్చేసే భక్తులకు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ సంతృప్తికరమైన దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపడుతోంది.

ఈ పర్వదినాల నేపథ్యంలో జనవరి 13 నుంచి 22వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. దీంతోపాటు ఆయా రోజుల్లో అమలయ్యే విధానాలపై భక్తులకు టీటీడీ పలు సూచనలు చేసింది.

# లబ్ధిదారుల మనోభావాలు..



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మా కుటుంబంలో సంతోషాన్ని నింపిన జగనన్న... కే రక్షణ కుమారి..ఆనందపురం,విశాఖ జిల్లా..రాష్ట్ర ముఖ్య మంత్రి మా ప్రియతమ నేత జగనన్న మా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ చాలా పథకాలను మాకు అందిస్తున్నారని వారికి తమ కుటుంబం ఎల్ల వేళ ల రుణ పడి ఉంటుందని ఆనంద పురం మండలం,వెల్లంకి గ్రామానికి చెందిన రక్షణ కుమారి సంతోషాన్ని వ్యక్త పరిచారు.బంగారమ్మ ఎస్ హెచ్ గ్రూపులో ఉన్నామని వై ఎస్ ఆర్ ఆసరా, జగనన్న తోడు పథకాలు ద్వారా ఆర్థిక సహాయం అందిందని వాటితో చిన్న ఫాన్సీ షాప్ పెట్టుకొన్నా నని,అదేవిధంగా కూరగాయలు వ్యాపారం కూడా చేసుకుంటున్నా నని తెలిపారు.తన భర్త కు వై ఎస్ ఆర్ వాహన మిత్ర పథకం,పాపకు అమ్మ ఒడి వచ్చిందని కుటుంబం సంతోషంగా జీవిస్తున్నాం అని కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు. జగనన్నకు ఎల్ల వేళలా రుణ పడి ఉంటాం.. రమాదేవి, భీమిలి.... ఆర్ తాళ్ల వలస గ్రామానికి చెందిన రమాదేవి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి స్వయం సహాయక గ్రూప్ లో రెండు లక్షల నలభై రూపాయలు వచ్చాయని సున్నావడ్డీ కే ఇచ్చారని వాటితో పాటు జగనన్న తోడు పథకం వచ్చిందని గొర్రెలు కొని

మేపుకొంటున్నామని,అంతేకాకుండా కూరగాయలు వ్యాపారం చేసుకుంటున్నామని తెలిపారు. బాబు డిగ్రీ చదవడానికి జగనన్న విద్యా దీవెన,అమ్మకు వై ఎస్ ఆర్ చేయూత,నాన్నకు పింఛను వస్తున్నాయని,జగనన్న

మాకు చేస్తున్న సాయం మరిచి పోలేని దని,మా కుటుంబం రుణ పడి ఉంటుందని ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.

## స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణకు ఘన నివాళులు




ములగాడ : (విజయభాను న్యూస్ ): మాజీ ఎంపీ,కీర్తిశేషులు ద్రోణంరాజు సత్యనారాయణ 17 వ వర్ధంతి సందర్భంగా విశాఖ జిల్లా ఇంటక్ ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం ఆధ్వర్యంలో మల్కాపురంలో మంగళవారం ద్రోణంరాజు సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భోగ విల్లి నాగభూషణం మాట్లాడు తూ కీర్తిశేషులు ద్రోణంరాజు సత్యనారాయణ దివంగత అయినప్పటికీ కార్యకర్తల మనసులలో శాశ్వతంగా ఉన్నారని, ఉత్తరాంధ్రలో ఎంతోమంది నాయకులకు రాజకీయ భిక్ష పెట్టిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. జుత్తాడ గ్రామ కారణంగా మొదటగా సేవలు ప్రారంభించి , ఎమ్మెల్యే , ఎంపీ ,వుడా చైర్మన్ ,జిల్లా పరిషత్ చైర్మన్ ,రాజ్యసభ సభ్యులుగా ఉండి పదవులకే వన్నె తెచ్చి, భారత ప్రధానమంత్రులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చెన్నారెడ్డి ,కోట్ల విజయభాస్కర్ రెడ్డి,జలగం వెంగల్ రావు , వైయస్ రాజశేఖర్ రెడ్డి మొదలగు వారి వద్ద ఎన్నో మన్ననలు పొంది మార్గదర్శకులుగా నిలిచారన్నారు.

ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోగా విల్లి రమేష్ , మజ్జి కైలాస్, ఎదురు నర్సింగరావు, ఎస్ తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ద్రోణంరాజు సత్యనారాయణ వర్ధంతి



గాజువాక: (విజయభాను న్యూస్ ): బిసి రోడ్డు టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపూడి పరదేశి ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 16 వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి హాజరై ద్రోణంరాజు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను స్మరించుకుని పేదలకు చీరల పంపిణీ చేసారు. దీనిలో భాగంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, ద్రోణంరాజు సత్య నారాయణ ఉత్తరాంధ్ర జిల్లాలలో ఎందరో నాయకులకు రాజకీయ గురువని జుత్తాడ గ్రామ కరణం స్థాయి నుండి శాసనసభ్యులుగా, లోక్ సభ, రాజ్య సభ సభ్యులుగా అనేక పదవులను అధిరోహించి ఎంతో మంది పేదలకు న్యాయం చేశారన్నారు. తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం ఏర్పడటంలో ద్రోణంరాజు సత్య నారాయణ పాత్ర ప్రధానమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మారుపూడి పరదేశి, మాజీ కౌన్సిలర్లు, డీసీ ఎమ్ ఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి, కార్పొరేటర్ రాజన్న రామారావు, రెడ్డి జగన్నాథం గంట్యాడ గురుమూర్తి, డైరెక్టర్ డి ఈ వి వెంకట అప్పారావు గంగుల రోజా రాణి , గోందేశి శ్రీనివాస్ రెడ్డి, గోందేశి మహేష్ రెడ్డి, ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, సి రట్లవాసు, పిట్ట రెడ్డి, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్, ఉమా, బండా సూరిబాబు, పల్లా పెంటారావు, పెద్దాడు పండు, ధర్మపురి చక్రి, మంగ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పరిశీలన



ములగాడ (విజయభాను న్యూస్): 58వ వార్డ్ లో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను 58 వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్యమంగళవారం పరిశీలించారు. త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, ఏఈ సత్యనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, భోపతి, కన్నబాబులు ఆమె వెంట ఉన్నారు.

## రూ.1.60 కోట్లతో ఉపాధి పనులకు ప్రణాళిక



మ్యాప్ ద్వారా వివరిస్తున్న దృశ్యం

మాకవరపాలెం (విజయభాను న్యూస్): మాకవరపాలెం మండలం జెడ్.గంగవరం పంచాయతీలో వచ్చే ఏడాదికి గాను రూ.1.60కోట్లతో పనులు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఉపాధి హామీ పథకం ఏపిఒ వరలక్ష్మి తెలిపారు. ఈ గ్రామంలో మంగళవారం సీజనల్ వ్యాప్ ద్వారా స్థానిక కూలీలకు కొత్తగా చేపట్టబోయే పనులకు సంబంధించి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంగల వెంకటరమణ, కార్యదర్శి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## సరుకు రవాణా నిర్వహణలో మరో మైలురాయిని సాధించిన గంగవరం పోర్ట్




గాజువాక (విజయభాను న్యూస్ ): దేశంలో అతి లోతైన,అత్యాధునిక నౌకాశ్రయాలలో ఒకటైన గంగవరం పోర్ట్ నేడు తమ అపూర్వమైన రికార్డుల పరంపరను కొనసాగిస్తూ పలు సరుకుల రవాణాలో మరో మైలురాయిని సాధించింది. సమర్థవంతంగా కార్గో నిర్వహణ, వైవిధ్యమైన బల్క్, బ్రేక్ బల్క్ కార్గో గ్రూప్‌లను వినియోగదారులకు అందించింది. మెటీరియల్ హ్యాండ్లింగ్ వ్యవస్థలు,భద్రత పరంగా అత్యున్నత ప్రమాణాలను కలిగి ఉన్నట్లు యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా మంగళవారం తెలియజేసింది. రవాణా, లోడింగ్, బ్యాగింగ్, మెకానికల్ బ్యాగింగ్ పనులు నిర్వహణ లో అత్యుత్తమ పనితీరు కనబర్చి ఎన్నో మైలు రాయిలను సాధించిన రికార్డ్ ను గంగవరం పోర్ట్ సొంతం చేసుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. మౌలిక సదుపాయాలతో పాటుగా కార్యకలాపాల సామర్థ్యంతో గంగవరం పోర్ట్ ఇప్పుడు వినియోగదారుల సౌకర్యార్థం అత్యధికంగా ఎరువులను డిశ్చార్జ్ చేస్తుందని తెలిపింది. గంగవరం పోర్ట్ బృందం సాధించిన రికార్డుల పట్ల యాజమాన్యం పూర్తి సంతోషంగా ఉన్నామని తెలియజేసింది. ఈ రికార్డు కార్గో లోడింగ్, పలు సరుకుల డిశ్చార్జ్ వంటివి కార్గో నిర్వహణలో సామర్థ్యం వెల్లడిస్తుందని అన్నారు. గంగవరం పోర్ట్ ఎల్లప్పుడూ మా వినియోగదారులకు అత్యుత్తమమైనది అందించడానికి కృషి చేస్తుంటామని యాజమాన్యం తెలిపింది. భారతీయ దిగుమతి దారులకు అపారమైన ప్రయోజనాలను తగ్గించబడిన సముద్రయాన రవాణా చార్జీలు, అత్యంత సమర్థవంతమైన కార్యకలాపాలు, అత్యాధునిక మెటీరియల్ హ్యాండ్లింగ్, ఇవాక్యుయేషన్ వ్యవస్థలు, విస్తృతస్థాయి స్టోరేజీ విభాగాలు వంటివి అన్ని రకాల కార్గో, విస్తృత స్థాయి అనుబంధ సదుపాయాలు, వేగవంతమైన టర్న్ ఎరౌండ్, డెలివరీ సమయం అందిస్తాయని గంగవరం పోర్ట్ లిమిటెడ్ అధికార ప్రతినిధి అన్నారు. భారతదేశంలో అతి కొద్ది గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా గంగవరం పోర్ట్‌కు వినూత్నమైన హోదా ఉంది. దీని యొక్క లోతైన బెర్త్‌లు సమర్థవంతమైన కార్యకలాపాలు వంటి వాటి కారణంగా మారుమూల ప్రాంతాలకు గేట్‌వే పోర్ట్‌గా ఇది తూర్పు, పశ్చిమ, దక్షిణ, మధ్య భారత అవసరాలను తీరుస్తుందని అన్నారు. ఈ పోర్ట్‌కు భారీ వెస్సల్స్‌ను సైతం సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం ఉంది. ఈ ఫలితంగా పోర్ట్ వినియోగదారులు, వాణిజ్యంకు గణనీయంగా ఆదా చేస్తుందని యాజమాన్యం తెలిపింది.

మొదటి పేజీ తరువాయి

## వివక్ష లేదు.. లంచాలకు తావులేదు

ముందుకేసిందని'' సీఎం అన్నారు.

ఇవికాకుండా 1,51,562 లక్షల మందికి పెన్షన్‌కార్డులు ఇస్తున్నాం, ఏప్రిల్ 2021 నుంచి ఇచ్చిన పెన్షన్‌కార్డులు కలుపుకుంటే 4,96,059 మందికి పెన్షన్‌కార్డులు ఇచ్చాం. బియ్యంకార్డులు 3,07,599 మందికి ఇస్తున్నాం. ఆరోగ్యశ్రీ కార్డులు 1,14,129 మందికి ఇస్తున్నాం. డిసెంబర్ నుంచి మే వరకూ అమలైన పథకాల్లో అర్హత ఉండి మిస్ అయిన వారికి జూన్ లోనూ, అలాగే జూన్ నుంచి నవంబర్ వరకూ అమలైన పథకాల్లో మిస్ అయిన వారికి డిసెంబర్‌లోనూ అందించే కార్యక్రమాన్ని ఇవాళ ప్రారంభిస్తున్నామని'' సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## అర్హులందరికీ పథకాలు సకాలంలో అందాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున



పాయకరావుపేట : రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారందరికీ సకాలంలో అందాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున అధికారులను ఆదేశించారు. మంగళవారం వసతి గృహ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుల సలహాలననుసరించి ప్రజాప్రతినిధుల సహకారంతో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. పథకాలన్నీ సకాలంలో అందజేసినట్లయితేనే వాటి ఉపయోగం ఉంటుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలైన పేదలందరికీ ఇళ్లు, పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. గ్రామ సచివాలయల ద్వారా సేవలు అందించడమే కాకుండా అర్హులందరికీ అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ, బియ్యం కార్డు, పింఛన్లుకు సంబంధించి సేవలను ఖచ్చితంగా అందించాలన్నారు స్థానిక శాసన సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు అవుతున్నప్పటికీ ఇంకా కొంతమంది అర్హులకు అందవలసి ఉందని చెప్పారు. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అమాయక పేద ప్రజలకు దరఖాస్తు చేసుకోవడం, తమ అర్హతలను నిరూపించుకోవడం కొంత కష్టంగా ఉంటుందని ఈ విషయాన్ని అధికారులు సానుభూతితో అర్థం చేసుకొని అందరికీ అన్ని పథకాలు అందేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ శాఖలకు సంబంధించి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పై సమీక్ష చేశారు. ఎమ్మెల్యే బాబురావు లేవనెత్తిన సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పలు శాఖలకు సంబంధించి అధికారుల కు అందిన సమాచారం ఉత్తర్వుల కాపీలను ఎమ్ఎల్ఏ గారికి అందజే యాలన్నారు. దీని వలన సదరు ఉత్తర్వుల అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటారని, ఏదైనా స్థానిక సమస్యలు ఉంటే పరిష్కరిస్తారని అధికారులకు సూచించారు. విద్యుత్తు శాఖ పనుల పురోగతి ని సమక్షించారు. CHC. లలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని D CH S ను ఆదేశించారు. ఆసుపత్రులలో విధులకు గైర్హాజరు పై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో వైద్య సేవల అందించడం లో అలసత్వం వలదన్నారు. రేవు పోలవరం పరిసర ప్రాంతాల్లో కమ్యూనిటి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని SE PR ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులకు ఈ సమీక్ష సమావేశంలో ఆదేశించిన పనులు సకాలంలో పూర్తిచేయాలని, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయనట్లయితే సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఈ విషయంలో మండల అభివృద్ధి అధికారి లీడ్ తీసుకుని పనులు వేగంగా పూర్తి అయ్యేటట్లు తగిన చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు అభివృద్ధి పనులను సమీక్షిస్తూ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులందరూ ప్రోటోకాల్ ను తప్పనిసరిగా పాటించాలన్నారు.

ఎమ్మెల్యే గొల్ల బాబు రావు మాట్లాడుతూ ఈ సమావేశంలో లేవనెత్తిన సమస్యలపై నెలరోజుల్లోగా అధికారులు పరిష్కరించాలని తగిన ఫలితాలు కనబడనట్లయితే లోపాలను గూర్చి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతోందని చెప్పారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్లు ఎం. వేణుగోపాలరెడ్డి, పి. అరుణ్ బాబు, జడ్పీ సీఈఓ నాగార్జునసాగర్ నర్సీపట్నం ఆర్డీవో ఆర్ గోవిందరావు డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు హౌసింగ్ శాఖ పి డి శ్రీనివాసరావు వివిధ శాఖలకుచెందిన జిల్లా అధికారులు, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్. రాయవరం, కోటవురట్ల మండలాల తహసీల్దార్లు ఎంపీడీఓలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మండల సోషల్ మీడియా ఇంచార్జిగా ఇల్లపు

### ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రవీణ్



పరవాడ: పరవాడ మండలసోషల్ మీడియా ఇంచార్జిగా ఇల్లపు ప్రవీణ్ గంగాదర్ (ఐపిజి) ను ప్రకటించారు. ఈమేరకు మంగళవారం పరవాడ మండలం వాడచీపురుపల్లిలో జరిగిన బహిరంగసభలో ఎమ్మెల్యే అదీప్ రాజ్ ప్రకటించారు. అనంతరము అయనకు ఎమ్మెల్యే అదీప్ రాజ్ ,ఎంపి సత్యవతిమ్మ, పరవాడ ఎంపిపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ ,జడ్పిటీసి పియస్ రాజ్ దుశాలువాతో అభినందించారు, అనంతరము అయన మాట్లడుతూ సోషల్ మీడియా ఇంచార్జిగా ప్రకటించి నందుకుగానె ఎమ్మెల్యే అన్నంరెడ్డిఅదీప్ రాజ్ కు ,ఎంపిపి పైలవెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ కు,జడ్పిటీసి పియస్ రాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈకార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు మండలనాయకులు తథితర్లు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజాలో స్థానికులకు ఉపాధి కల్పించాలి

# అగనంపూడి టోల్ ప్లాజాను తక్షణమే తొలగించాలి

### తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్



సబ్బవరం (విజయభాను న్యూస్) : మర్రిపాలెం టోల్ ప్లాజా ను అగనంపూడి మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించడం జరిగింది. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మర్రిపాలెం టోల్ ప్లాజా ప్రారంభమైన వెంటనే అగనంపూడి టోల్ ప్లాజా మూసివేస్తామని సుప్రీం కోర్టులో అనుమతి తెచ్చుకున్న ఎన్ హెచ్ ఎఐ అధికారులు మాట తప్పి అగనంపూడి టోల్ ప్లాజా యధావిధిగా కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. స్థానికులకు మర్రిపాలెం టోలుప్లాజా లో ఉపాధి కల్పించాలని కోరడం జరిగింది.అగనంపూడి టోల్ ప్లాజా కార్మికులకు ఇస్తున్న విధంగానే మర్రిపాలెం టోల్ ప్లాజా కార్మికులు కూడా వేతనాలు ఇవ్వాలి స్థానికులకు విలేఖర్లకు కు టోల్ ఫీజు ఉచిత పాసులు ఇవ్వాలి అన్న రు. మర్రిపాలెం టోల్ ప్లాజా కాంట్రాక్టర్ ఇన్చార్జ్ ఆర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాదు విద్యాసాగర్ రెడ్డి కాంట్రాక్టర్ మాకు మూడు మాసాలు కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని టోల్ ప్లాజా ఉపాధిలో స్థానికులకు తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాట జంగాలపాలెం సర్పంచ్ పడాల వెంకటరమణ (శ్రీను) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అగనంపూడి, ఫార్మాసిటీ ఏరియా టిడిపి నాయకులు నెల్లి శ్రీనివాసరావు, కసేపల్లి శ్రీనివాసరావు ,ఎదురు గౌరీనాయుడు, దానబాల పైడికొండ, పందిరిపల్లి రాము, దొప్ప శ్రీను, ఎం నర్సింగరావు అగనంపూడి నటరాజ కళా సంఘం అధ్యక్షులు కట్ట పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ద్రోణంరాజు సత్యన్నారాయణ 16వ వర్ధంతి సందర్భంగా

# కాంస్య విగ్రహానికి శ్రీవత్సవ్ పూలమాలలతో ఘన సన్మానం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): స్వర్గీయ ద్రోణంరాజు సత్యన్నారాయణలి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సిరిపురం జంక్షన్ వద్ద గల ద్రోణంరాజు సత్యన్నారాయణ కాంస్య విగ్రహానికి ద్రోణంరాజు శ్రీవత్సవ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం నకు విచ్చేసిన వారందరు ద్రోణం రాజు సత్యనారాయణ ఇళ్ళు ఒక రాజకీయ విశ్వవిద్యాలమని ఎందరో రాజకీయ నాయకులను తయారు చేసిన ఘనత ద్రోణం రాజుకే దక్కుతుందని ఆయన చేసిన సేవలను స్మరించుకుంటు నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రెక్టార్ ప్రసన్నకుమార్, మాజీ వుడా చైర్మన్ పిఎస్ఎన్.రాజు, కో-ఆప్షన్ మెంబర్ బేహారా భాస్కరరావు,పెడాడ రామణికుమారి, కార్పొరేటర్లు కందుల నాగరాజు, ఉరికిటి నారాయణరావు, తోట పద్మావతి, అప్పలరత్నం ,జగ్గుపిల్ల అప్పలరాజు, బత్తిన నాగరాజు, పెంటపల్లి సత్యన్నారాయణ, లింగం శ్రీనివాస్, చరణ్ కుమార్, హనుమంతరావు, పల్లా దుర్గారావు, కోరిబిల్లి సురేష్, కొయ్య చిన్ని, కండిపల్లి సతీష్,రామిరెడ్డి, గవర రమణ, శంకర్ నీల, శర్మ ఆప్టికల్స్ వాసు మరియు ముఖ్య నాయకులు, వైయస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు, ద్రోణంరాజు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# 98వ వార్డులకు నూతన కమిటీలు ఏర్పాటు

### కాంగ్రెస్ పార్టీ నగర ఇంచార్జి గొంప గోవింద్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగానే విశాఖ నగర పరిధిలో ఉన్న 98 వార్డులకు నూతన కమిటీ లు ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నగర ఇంచార్జి గొంప గోవింద్ తెలిపారు. మంగళ వారం విశాఖ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తొలి విడతలో 50 వార్డులకు సంబంధించి వార్డు ప్రెసిడెంట్ లను నియమిం చామని,అలాగే నగర కమిటీని కూడా పూర్తిస్థాయిలో నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గ్రామస్థాయి నుండి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు త్వరలోనే నగరంలోని ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పార్టీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తోట వాసుదేవరావు మూల వెంకట్ రావు వజపతి శ్రివనివసరావు సింక తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం



వి మాడుగుల (విజయ భాను న్యూస్) : మండలంలో జగనన్న సంపూర్ణ గృహ పథకాన్ని లబ్ధిదారులు జోరుగా ఉపయోగించు కుంటున్నారని గృహ నిర్మాణ సంస్థ ఏ ఈ లెక్కల సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ద్వారా లబ్ధిదారులు పది వేల రూపాయల చొప్పున చెల్లించి ఇప్పటివరకు 326 మంది తమ గృహాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అలాగే నాన్ లోన్ కింద ఇందిరా ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా గృహ లబ్ధిదారులు నిర్మించుకున్న గృహాలకు పది రూపాయల చొప్పున చెల్లించి 1450 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.మండలం మొత్తం మీద 12862 గృహాలు లబ్ధి దారులు ఓటిఎస్ పథకం ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వం నుండి గృహాలు పొందిన లబ్ధిదారుల అందరూ ఉపయోగించుకోవాలని సత్యనారాయణ ఈ సందర్భంగా తెలియజేశారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ (విజయ భాను న్యూస్) :గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ లబ్ధిదారులకు అందిస్తేనే అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షలు నిర్వహించడం వల్ల గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి వీలుంటుందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పరిష్కరించలేని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులతో మాట్లాడి ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకొని పుస్తకంలో రాసుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడి సమస్యల పరిష్కార మార్గాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, జెడ్పీటీసీ సుర్ల వెంకటగిరిబాబు, వైస్ ఎంపిపి ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# చేయి చేయి కలిపి బావిని శుభ్రం చేసుకున్న గ్రామస్థులు



కొయ్యూరు (విజయభాను న్యూస్): కొయ్యూరు మండలం చిట్టెంపాడు పంచాయతీ గోపవరం గ్రామంలో ఎప్పుడు మంచినీటి సమస్య అధికంగా ఉంటుంది. రెండు మోటార్లు(బోర్లు) ఉన్నప్పటికీ మంచినీటి ఇబ్బంది మాత్రం తొలగలేదు. పెద్దల కాలం నుండి ఉన్న మంచినీటి బావి వర్షాకాలం వచ్చేసరికి చెత్త, చెదా రం నిండి కలుషితమైన నీరు అంతా బావిలోకి వెళుతుంది. గ్రామంలో వీధి సిసిర రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ఈ సమస్య తలెత్తుంది. దీంతో గ్రామస్థులందరూ ఏకమై ఇంటికొక 100 రూపాయల చొప్పున వేసుకొని స్వచ్ఛందంగా బావిలో ఉన్న మంచినీరు తోడుకొని వాడుకునేందుకు వీలుగా నుయ్యిని శుభ్రం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టెంపాడు పంచాయతీ ఉప సర్పంచ్ పాడి ధారలక్ష్మీ, వార్డు సభ్యులు సుర్ల సీతయ్య, పాడి నాగయమ్మ, వాలంటీర్లు అప్పన్నబాబు, దేవి, గ్రామ పెద్దలు, కాకర దారమల్లేశ్వరరావు, పాడి కిరణ్, పాడి బుల్లబ్బాయి, కాకర రాజుబాబు, పేట్ల బొజ్జన్నదొర, మామిడి శ్రీరాంబాబు, గుమ్మా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ అప్పారావుకు అభినందనలు వెల్లువ

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేతులు మీదగా పల్లాకు ఘన సన్మానం



పరవాడ (విజయభాను న్యూస్): ఇటీవలే జరిగిన పంచాయితీ ఎన్నికల్లో గెలిపొందిన పెదముషిడివాడ సర్పంచ్ పల్లానాగమణి కుమారుడు పల్లా అప్పారావు(కబడ్డీకి)అభినందనలు వెలువెత్తాయి. జిల్లా కబాడీ జట్టు ఎంపిక రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మరియు ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనువాస్ యాదవ్ పెదముసిడివాడ గ్రామ సర్పంచ్ కబడ్డీ అప్పారావు కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉరుకుట్టి రాజేశ్వరి తథితర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనవరి 12 నుంచి 48 వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు జరుగుతాయని ఈ మేరకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

గాజువాక హై స్కూల్ లో ఇటీవలే పోటీలను నిర్వహించి కబాడీ క్రీడాకారులను ఎంపిక చేసారు.దీంట్లో బాగంగా విశాఖపట్నం కబడ్డీ అసోసియేషన్లొ కబాడీ ప్లేయర్ అయినటు వంటి పల్లా అప్పారావు (కబాడి) ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పెదముసిడివాడ గ్రామపంచాయతీ నుంచి సర్పంచ్ గా తనమాతృమూర్తిఅయిన పల్లానాగమణిని సర్పంచ్ గా గెలిపించు కున్న సందర్భంగా గా జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు అలాగే గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మరియు ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులుమీదగా పల్లా కబడ్డీ అప్పారావును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అయన రానున్న రోజుల్లో మరిన్నీ పదవులు పొందాలానీ పలువురు వక్తలు అకాక్షించారు.

## ఈ నెల 30న
## ఎంపీ, ఎమ్మెల్యేలు పర్యటన



కొయ్యూరు (విజయభాను న్యూస్) : ఈ నెల 30న కొయ్యూరు మండలంలో రహదారుల ప్రారంభోత్సవానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మీ, అరకు ఎంపి గొడ్డేటి మాధవి మండలానికి వస్తున్నారని వైసిపి నాయకులు తెలిపారు. 30న కొయ్యూరు మండలం ఎం.మాకవరం, కొత్తపల్లి, ఎర్రబంద గ్రామాల రహదారుల ప్రారంభిస్తారన్నారు. కావున వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరు కావాలని కోరారు.

# పిల్లల మానసిక స్థైర్యానికి క్రీడలు

### ఎంతో ఉపయోగపడతాయని భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : క్రీడలతోనే పిల్లల మానసిక స్థైర్యం వృద్ధి చెందుతుందని భీమిలి నియోజకవర్గ టి డి పి ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు.ఎన్.ఎస్.రాయ్ సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ - 2021 ఇండోర్ స్టేడియం, మద్దిలపాలెంలో జరిగిన పోటీలో మధురవాడ నుండి వింగ్స్ షొటోఖాన్ కరాటే అకాడమీ స్టూడెంట్స్ పాల్గొని ఉన్నతమైన ప్రతిభ కనబరిచి మెడల్స్ పొందిన నేపథ్యంలో భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కలసి భీమిలి పార్టీ కార్యాలయంలో కోచ్ టి.సాయికుమార్ మరియు వారి టీమ్ ను అభినందించారు మెడల్స్ పొందిన వారిలో ప్రేమ్ సాయికి సిల్వర్ మెడల్, సందీప్ సాయికి సిల్వర్, బ్రా%శీ%జ్ మెడల్, పునీత్ కి సిల్వర్ మెడల్ మరియు ఎస్.చందు బ్రా%శీ%జ్ పతకాలు పొందారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ పిల్లల మానసిక స్థైర్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా మానవజీవితంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.అందువలన తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఎటువంటి క్రీడలు వారికి ఇష్టమో ముందుగా గుర్తించి వారిని ఆ రంగం వైపు ప్రోత్సహించాలని అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ వివిధ రంగాల్లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించి స్థిరపడిన వారు ఉన్నారని, రాష్ట్రంలో గాని దేశంలో గాని స్పోర్ట్స్ కోటాకింద ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించిన వారు కోకొల్లలు అని అన్నారు. అదేవిధంగా పిల్లలకు చిన్నటినుండే క్రేడా స్ఫూర్తి వారిలో అలవర్చే విధంగా చేయాలని అన్నారు. కరాటే, బాక్షింగ్, కుంగ్ ఫూ, మార్షల్ ఆర్ట్స్ చిన్నప్పటినుండి నేర్పించసం వలన పిల్లలు శరీర దృఢత్వం పొంది మానసికంగా బాలపడతారని అన్నారు. దీనివలన వారి లక్ష్యాన్ని ఛేదించడంలో ఇవి చాలా వరకు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ సందర్భంగా కోచ్ మరియ మెడల్స్ పొందిన విద్యార్థులకు గంటా నూకరాజు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, గండిబోయిన పోలిరాజు, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, కాసరపు ఎల్లాజి, షేక్ అన్వర్, కంచెర్ల కామేష్ పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## వణికిస్తున్న ఒమిక్రాన్

కోవిడ్ కొత్త రకం 'ఒమిక్రాన్' ప్రపంచ దేశాలను ఠారెత్తిస్తోంది. రెండేళ్ల క్రితం బయల్పడిన కోవిడ్-19 అతలాకుతలం చేయగా రెండవ ఉధృతిలో డెల్టా వేరియంట్ సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. ఆ ఉపద్రవం నుండి ప్రపంచం పూర్తిగా కోలుకోకమునుపే దక్షిణాఫ్రికాలో కొత్తగా కనుగొన్న బి.1.1.529 (ఒమిక్రాన్)తో కలకలం రేగింది. అసాధారణ మ్యుటేషన్ల కలయికగా ఒమిక్రాన్‌ను వైద్య పరిశోధకులు పేర్కొనడమే కాకుండా డెల్టా వేరియంట్ కంటే అత్యంత ప్రమాదకారి అని ప్రాథమికంగా నిర్ధారించారు. దక్షిణాఫ్రికాలో గుర్తించిన ఒమిక్రాన్ స్వల్ప సమయంలోనే ఐరోపా దేశాలకు వ్యాపించింది. జర్మనీ, బ్రిటన్, ఇజ్రాయెల్, బాట్స్‌వానా, హాంకాంగ్, ఆస్ట్రేలియాలలో ఒమిక్రాన్ కేసులు బయట పడ్డాయి. అప్రమత్తమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒమిక్రాన్‌ను ఆందోళనకర వేరియంట్‌గా ప్రకటించి అంతర్జాతీయ ప్రయాణాలపైన కఠిన ఆంక్షలు విధించాలని, వైరస్ కట్టడి చర్యలు చేపట్టాలని, వ్యాక్సినేషన్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించింది. ఆగేయాసియా దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేసింది. ఆలస్యంగా మేల్కొన్న భారత ప్రభుత్వం యథామామూలుగానే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచనలు చేస్తూ లేఖలు పంపించి చేతులు దులుపుకుంది. అంతర్జాతీయ విమానాల రాకపోకలపై ఇప్పటికైతే అచేతనావస్థలోనే ఉంది. ముంబయిలో ఒమిక్రాన్ కేసు నమోదైందన్న వార్త దేశాన్ని మరింత భయకంపితులను కావించింది.

కోవిడ్ రెండవ దశ ఉధృతికి మోడీ ప్రభుత్వ అలసత్వమే కారణమన్న వాస్తవం ప్రజలకు తెలిసిందే. వైరస్ ఆట ముగిసిందని స్వయాన అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించి ముందస్తు సన్నద్ధతకు గండి కొట్టారు. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం యావజ్జీవాలు కుంగుతాయి. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతి రోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. అనాలోచిత లాక్‌డౌన్లతో లక్షలాది వలస కూలీలు, పేదలు అన్నమో రామచంద్రా అని విలపించారు. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో కేంద్రం భీష్మించగా సాక్షాత్తు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ తన ప్రత్యేక నిధులను కాకుండా రాష్ట్రాలు తమకు కేటాయించిన విపత్తు సహాయ నిధి నుండి బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వమంది. ఒక్క పరిహారం విషయంలోనే కాదు. వైద్య సదుపాయాలకు సైతం రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చింది లేదు. వైరస్ కట్టడి, సహాయ చర్యలు తీసుకోవాలని ఉచిత సలహా ఇచ్చిందంతే. ఇప్పుడు ఒమిక్రాన్ రూపంలో మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో సైతం కేంద్రం ప్రేక్షక పాత్ర వహించడం బాధ్యతా రాహిత్యం.

ఇప్పటికైతే ఒమిక్రాన్ వ్యాప్తి వేగం, అది కలిగించే తీవ్ర ఆరోగ్య లక్షణాలపై పరిశోధనాత్మకంగా నిర్ధారణ కానప్పటికీ గతంలో ఎదురైన పరిణామాల రీత్యా ముందస్తు సన్నద్ధతకు కేంద్ర ప్రభుత్వం వేగంగా కదలాల్సిన అవసరం ఉంది. అటువంటి చిత్తశుద్ధి మోడీ సర్కారులో లోపించింది. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. ప్రజల తలసరి ఆహార వినియోగం ఏడేళ్ల బిజెపి జమానాలో ఏకంగా తొమ్మిది శాతం తగ్గిపోయిందని ఎన్ఎస్ఎస్ సర్వే బట్టబయలు చేసింది. కరోనా వేరియంట్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగ నిరోధక శక్తి ఉండాలి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచన. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ ఒమిక్రాన్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. ఇక వ్యాక్సిన్‌కు ఇంతవరకూ నోచుకోని వారి పరిస్థితి ఏమిటి? వ్యాక్సినేషన్ మొదలై 11 నెలలు గడిచినా మూడవ వంతు జనానికి పూర్తి స్థాయిలో టీకాలు అందలేదు. ఈ వైఫల్యం ముమ్మాటికీ కేంద్రానిదే. తతిమ్మా రాష్ట్రాలు ఒమిక్రాన్, మూడవ దశపై వేగంగా అప్రమత్తవుతుండగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సమీక్షలకే పరిమితమైంది. మరి కార్యాచరణ ఎప్పుడు? రెండవ దశ ఎ.పి లో ఎంతగా భయోత్పాతం కలిగించిందో చూశాం. ఒమిక్రాన్ కట్టడిపై రాష్ట్రం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తం కావాలి. నిధులు, వైద్య సహాయ సహకారాలపై కేంద్రాన్ని నిగ్గదీసి నిలదీసి సాధించాలి.

### లీగల్ సెల్ ద్వారా పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై

# ప్రజలకు అవగాహన కల్పించాలి

### - ఎంపీ ఎం.వి.వి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కరణం కృష్ణ





మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ కు మరియు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ కు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణము కృష్ణ. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ లీగల్ సెల్ ద్వారా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల పనితీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నవరత్నాల ద్వారా సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని సూచించారు.

## రాష్ట్రంలో కొత్తగా సినిమా టికెట్ల రేట్లను ఎక్కడా తగ్గించలేదు

తాడేపల్లి : సినిమా పరిశ్రమలో మాట్లాడే కొంత మంది వ్యక్తులు బోడి గుండుకు, మోకాలికి ముడి వేస్తూ సినిమా టికెట్ల రేట్లు తగ్గించామని అంటున్నారని, రాష్ట్రంలో కొత్తగా సినిమా టికెట్ల రేట్లను ఎక్కడా తగ్గించలేదని, గతంలో ఉన్న రేట్లే అమలవుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) స్పష్టం చేశారు. సోమవారం రాత్రి తాడేపల్లిలోని మీడియా పాయింట్లో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. గతంలో సినీ పరిశ్రమకు చెందిన నిర్మాతలు ప్రతి సినిమా విడుదలకు ముందు కోర్టుకు వెళ్ళి రెండు వారాల పాటు రూ.300 లు, రూ.200 లు, రూ.100 లు అమ్ముకోవడానికి పర్మిషన్ కోరుతూ ఆర్డర్ తెచ్చుకునే వారన్నారు. దారుణంగా, భయంకరంగా సినిమా టికెట్ల రేట్లను పెంచి అమ్మేవారన్నారు. ఒక కమిటీ వేసి సినిమా టికెట్ల ధరలు ఎంత ఉండాలో నిర్ణయించాలని గత ప్రభుత్వాలకు కోర్టులు సూచించాయన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహనరెడ్డి ఒక కమిటీని ఏర్పాటు చేసి సినిమా టికెట్ల రేట్లు గతంలో మాదిరిగానే ఉండాలని, కోర్టులకు వెళ్ళి పెంచుకునే పరిస్థితి ఉండకూడదని జీవో 35 ను తీసుకువచ్చామన్నారు. గతంలో ఉన్న సినిమా టికెట్ల రేట్లను తమ ప్రభుత్వం ఎక్కడా తగ్గించనే లేదన్నారు. గతంలో ఏ రేట్లు ఉన్నాయో ఆ రేట్ల ప్రకారమే సినిమాలు నడుస్తున్నాయన్నారు. కోర్టుల పర్మిషన్ తో అడ్డగోలుగా దోచుకోవడానికి అవకాశం లేకుండా మాత్రమే చేశామన్నారు. సినిమా టికెట్ల రేటు తగ్గితే ఎగ్జిబిటర్లు నష్టపోతారని చెబుతున్నారన్నారు. సినిమా టికెట్ రేటు ఎంత అమ్మితే వచ్చిన దాన్నంతా ఎగ్జిబిటర్ తీసేసుకుంటాడా అని ప్రశ్నించారు. రూ.100 లకు టికెట్ అమ్మితే వచ్చిన మొత్తాన్ని ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ కు వెళ్ళకుండా ఎగ్జిబిటర్ కు వెళ్తుందా అని అన్నారు. ఎగ్జిబిటర్లు క్యాంటీన్లు, సైకిల్, కార్లు, స్కూటర్ స్టాండ్లను నడుపుకుంటారని, ప్రభుత్వం వాటి జోలికి వెళ్ళలేదన్నారు. టికెట్ ధర ఎంత ఉన్నా రూ. 3 లు చొప్పున ఇచ్చే మెయింటినెన్స్ ఛార్జిని ప్రభుత్వం తగ్గించలేదన్నారు. ఎగ్జిబిటర్ కు డిస్ట్రిబ్యూటర్ పట్టణ ప్రాంతాల్లో ఒకలా, గ్రామీణ ప్రాంతంలో మరోలా, ఏసీ, నాన్‌ఏసీ అయితే ఇంకోలా అద్దెను చెల్లిస్తాడన్నారు. ఒకవేళ టికెట్ రేట్లు తగ్గితే ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ కు వచ్చే కలెక్షన్లు తగ్గుతాయని, ఎగ్జిబిటర్ కు వచ్చే నష్టమేమీ ఉండదన్నారు.

### కవి సమయం

## అనర్హులకు అందలమివ్వరాదు

ఒక పని చెయ్యాలంటే ఆ పని చేసేవారికి దానిని పూర్తి చేసే శక్తిసామర్థ్యాలు వుండాలి. అంటే వారు ఆ పని చెయ్యడానికి అర్హులైయుండాలి. ప్రతి ఉద్యోగానికీ ఒక అర్హతను నిర్ణయిస్తారు. కాబట్టి వారు ఆ ఉద్యోగానికి సరిపోతారో లేదో, పని సరిగ్గా చెయ్యగలరా అనేవి పరీక్షించి వారికి ఆ ఉద్యోగం కేటాయిస్తారు. కానీ ఏం చేస్తాడో తెలియకుండా పొందే ఉద్యోగమే రాజకీయ పదవులు, ఒక ప్రజా ప్రతినిధిని మనం ఎన్నుకుంటే అతను ఏం చేస్తాడో తెలియదు. కాబట్టి మనం రాజకీయ నాయకులను ఎన్నుకునేటప్పుడు వారి అర్హతలను గుణగణాలను పరిశీలించి ఎన్నుకోవాలి. కానీ నేడు అధికారంలో, చట్టసభలలో ఉన్న వారిలో సగానికి సగం మంది నేరచరిత్ర కలిగిన వారే. వారు చట్టసభలో కూర్చున్నా తమ సహజ గుణాన్ని వీడకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అటువంటి అనర్హులను అందలమెక్కిస్తే మన దేశప్రగతి ప్రశ్నార్థకంగా మారుతుంది. వారు పంచే డబ్బుకీ, పోసే మద్యానికి తలొగ్గి ఓటు వేస్తే అయిదు సంవత్సరాల పాటు వారు మనతో చెలగాటమాడతారు. కాబట్టి మంచివారిని రాజకీయాలలో ప్రోత్సహించాలి. అనర్హులకు అందలమివ్వరాదని ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునన్
దొనరగ చట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ'

కవితా రచన:
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం


మాసం : మార్గశిర; తిథి :దశమి ఉ.11.41; స్వాతి రా.11.10; వ.ఉ.7.12 వరకు; వ.తె.4.26 ల 5.56.

బుధవారం 29-12-2021

a **మేషం** : మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. b **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. c **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగి కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. d **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. e **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. f **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వ సించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. g **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. h **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. i **ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. j **మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నా లలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చు కోకండి. k **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. L **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందు కుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

### సంకీర్తన



**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ టళికుంతమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధి పతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యా ధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణ దేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రిత మవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

# అరకువేలి లో ఘనంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 137వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ లోనే దేశ రాష్ట్ర భవిష్యత్తు,!
- 2024 వ సం॥లో విజయం కాంగ్రెస్ దే

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంతకుమారి



అరకులోయ (విజయభాను న్యూస్) : అరకు నియోజకవర్గం అరకు వేలి మండలం లో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 137వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ పాచిపెంట శాంతకుమారి.ఆధ్వర్యంలో.ఘనంగా కాంగ్రెస్ వ్యవస్థాపక వేడుకలు జరిగాయి కాంగ్రెస్ పార్టీ 137 వ దినోత్సవం సందర్భంగా మంగళవారం అరకు పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అరకు వ్యాలీ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి మాట్లాడుతూ పోరాటం నుంచి కాంగ్రెస్ పార్టీ పుట్టిందని పోరాటం కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని అన్నారు స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతగానో పోరాడిందని స్వాతంత్రానంతరం ఈ దేశ అభివృద్ధికి బాటలు పరిచింది అని శాంతకుమారి చెప్పారు సుదీర్ఘ కాలం ఈ దేశాన్ని పాలించిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అటువంటి పార్టీలో నేను ఒక్క కార్యకర్త గా ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పాలనను ప్రజలు నిశితంగా గమనించారని చెప్పారు ప్రజలు మళ్లీ కాంగ్రెస్ పార్టీ కావాలని కోరుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అరుకు కాంగ్రెస్ కమిటీ సోషల్ కోఆర్డినేటర్ మొస్య ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచిపెంట చిన్నస్వామి, అరకు నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాచిపెంట ధనలక్ష్మి, వలేసి బాబురావు, గుంజిడి సుబ్బారావు, అరకు మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గుంజిడి గ్యనమ్మ, కొర్రా కోమటి, కొర్ర వెంకటరమణ, కొర్ర రఘురాం, మజ్జి అద్దు, కిల్లో జగన్నాథం, గొల్లోరి మధ్ను, తడబారికి భీమారావు, సమర్డి రాజారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని శాంతకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపాఈ కార్యక్రమం నాయకులు పాల్గొన్నారు

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి

## రూ.1,11,116/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన పాకలపాటి. వెంకట రామ బ్రహ్మం రూ.1,11,116/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో అక్టోబర్1వ తేదీన పాకలపాటి.సతీష్ కుమార్, అవంతి ల పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో కొండలరావు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కి ఘన సన్మానం





అన్నవరం (విజయభాను న్యూస్) : ఎస్సీ కమిషన్ చైర్మన్ యం. విక్టర్ ప్రసాద్ ని యస్సీ కార్పొరేషన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆల్ ఇండియా రైల్వే యస్సీ, యస్టీ ఉద్యోగుల బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా వచ్చిన యస్సీ కమీషన్ చైర్మన్ యం. విక్టర్ ప్రసాద్ ను కలిసి ప్రకాశం జిల్లా యస్సీ కార్పొరేషన్ ప్రగతి నివేదికను వివరించారు. ప్రకాశం జిల్లాలో భూమి కొనుగోలు పథకంలో నిరుపేద యస్సీలకు పంపిణీ చేసిన భూముల తనఖాను విడుదల చేస్తున్నామని అలాగే భూమి క్రమబద్ధీకరణ కూడా చేయడం జరుగుతుందని చైర్మన్ యం. విక్టర్ ప్రసాద్ కు వివరించారు. చైర్మన్ విక్టర్ ప్రసాద్ ను కలిసిన వారులో కార్యలయపు సిబ్బంది లక్ష్మయ్య, ఉసురుపాటి శ్రీను, మేకల శ్రీను, రాయప్ప తదితరులు యస్సీ కమీషన్ చైర్మన్ ను కలిసిన వారులో ఉన్నారు.

# పంట ప్రణాళిక, నీటి బడ్జెట్‌పై శిక్షణ కార్యక్రమం



కొయ్యూరు (విజయభాను న్యూస్) : పంట ప్రణాళిక, నీటి బడ్జెట్ పై శిక్షణ కార్యక్రమాన్ని కొయ్యూరు మండలంలోని ఎం.మాకవరం ఉన్న లూబర్తి రిజర్వాయర్ ఆయికట్టు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. (ఏపిఐ ఐఎటిపి) ఆంధ్రప్రదేశ్ సమీ కృత సాగునీరు మరియు వ్యవసాయ పరివర్తన పథకం ప్రాజెక్ట్ బాగంగా ప్రపంచ బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తగా సాధన సంస్థ సపోర్ట్ సంస్థ ఆయకట్టు రైతులకు పంట నీరు ప్రణాళిక అనే కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ ప్రాజెక్ట్ డెరక్టర్ (ఏపిడి) దేవ్ మాట్లాడుతూ పంట నీరు ప్రణాళిక ప్రతి సంవత్సరం ఖరీఫ్ పంట పూర్తికాగానే రబీ పంటలు ప్రారంభ సమయంలో అనగా సుమారు అక్టోబర్ మాసం పూర్తయిన నవంబర్ మాసం మొదట్లో నీటి ప్రణాళిక తయారు చేసుకోవాలని ముందుగా ఈ చెరువు సంబంధించి ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలియజేసారు. చెరువు ప్రభావిత భూగర్భజల ప్రాంతంలో ఉన్న నీటి లభ్యత ఆధారంగా సక్రమమైన నీటి యాజమాన్య పద్ధతులు అవలంభించాల్సి ఉందని, ఈ విషయాన్ని భాగస్వామి భూగర్భజల యాజమాన్యం గ్రూపులో చర్చించి తగిన సామాజిక నిర్ణయాలు సాంకేతిక పద్ధతుల ద్వారా సమగ్రవుగా వివరించారు. ప్రణాళిక పద్ధతి మరియు అవసరమైన నీటి లభ్యత అనే విషయాలను నీటి వినియోగదారుల సభ్యులందరితో పంచుకోవడం అవసరం ఉన్నదని పాల్గన్న సభ్యుల ద్వారా నీటి యాజమాన్య కమిటీ సభ్యులు చర్చించి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ టీమ్ లీడర్ ప్.రాము మాట్లాడుతూ

మొత్తం భూగర్భజలాలు జమ చెరువు ప్రభావిత ప్రాంతంలో రబీ పంటల ప్రణాళిక ప్రకారం ఏయే పంటల కు సరిపడా నీరు ఉందని చిరుధాన్య పంటలు ఆరు తడి పంటలు వాణిజ్య పంటలు కూరగాయలు వేసుకొని రైతు ఆర్థికముగా అభివృద్ధి చెందాలని తెలియజేసారు. ఆయకట్టు రైతులుకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తూ మరెన్నో శిక్షణల ద్వారా అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకోవా లన్నారు ఈ కార్యక్రమం బాగంగా లూబర్తి గ్రామ సర్పంచ్ చిన్నతల్లి, రాజుబాబు, నీటిసంఘం ప్రెసిడెంట్ లోథా మల్లేశ్వర రావు, కె.బాబురావు, కె..రామ్మూర్తి, అచ్చిరాజు, సూరిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సంధ్యరాణి, గ్రామ పెద్దలు, ఆయకట్టు రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్గీయ ద్రోణంరాజుకు ఘన నివాళులు

## 16 వ వర్ధంతి సందర్భంగా అన్నదానం, వస్త్రదానం, సేవా కార్యక్రమాలు చేపట్టిన వివేకానంద సంస్థ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 16 వ వర్ధంతి ఈ సందర్భంగా విశాఖ వన్టౌన్లో ఉన్న వివేకానంద సంస్థ పలు సేవాకార్యక్రమాలు చేపట్టింది. ద్రోణంరాజు సత్యనారాయణ మనవడు ద్రోణంరాజు శ్రీవాత్సవ చేతుల మీదుగా పేదలకు నూతన వస్త్రాలు అందజేశారు నిరుపేద కుటుం బాల కోసం మధ్యాహ్నం ఘనంగా అన్నదానం నిర్వహించారు.

వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

ముందుగా ద్రోణంరాజు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఉత్తరాంధ్ర అభివృద్ధికి స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ జీవితకాలం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# నాన్‌షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలి



గొలుగొండ (విజయభాను న్యూస్) : నాన్‌షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదోవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ గొలుగొండ మండల కమిటీ అద్వర్యంలో మంగళవారం బుడ్డడపాడు గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం గొలుగొండ మండల కార్యదర్శి పి.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ గిరిజనుల ఎదుర్కొంటున్నా విద్యా, ఉపాధి, గ్రామాలు అభివృద్ధి జరగా లంటే నాన్‌షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదోవ షెడ్యూల్లో చేర్చాలని అనేక ఏళ్ళగా పొరాడుగా గ్రామ సభలు నిర్వహించినా నేటికి చేర్చ లేదు అన్నారు. సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు సాపిరెడ్డి నా రా య ణ మూ ర్తి మాట్లాడుతూ నాన్‌షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదోవ షెడ్యూల్లో చేర్చాక పోవడంతో గిరిజన హక్కులను పొందలేకపోతుంటే, ఈ గిరిజన గ్రామాలను విఎంఆర్‌డిఎ పరిధిలోకి చేర్చుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఈ నిర్ణయం గిరిజనుల మనుగడుకే ప్రమాదమన్నారు. రియల్ ఎస్టేట్‌కు ఉపయోగిం చేందుకే విఎంఆర్‌డిఎ పరిధి.లోకి కలుపు తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.రామకృష్ణ, పండు, రాజుబాబు, అడిగర్ల రాజు తదితర్లు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ -ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయండి



పాడేరు (విజయభాను న్యూస్) : వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం సిబ్బందిని ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ అయ్యేవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు, గిరిజన ప్రాంత వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు పత్రికా ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా...

ప్రభుత్వ శాఖ లైన వైద్య ఆరోగ్య శాఖలోని ప్రాథమిక కేంద్రాలలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, జిల్లా ఆసుపత్రులలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్, ఏ ఎం , స్టాఫ్ నర్స్ ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ సానిటరీ వర్కర్స్, ఎఫ్ ఎన్ వో ,ఎన్ ఎన్ వో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లోని డిగ్రీ, జూనియర్ కాలేజ్ లోని కాంట్రాక్ట్ లెక్చరర్స్, గురుకుల సొసైటీల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సి ఆర్. టి. లు, హాస్టల్ వర్కర్స్ , అంగన్వాడీ- ఆశ కార్యకర్తలు, ఫారెస్ట్- పోస్టల్ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ, గ్రామీణ ఉపాధి హామీ పథకం, వెలుగు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఇంకా మరెన్నో ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్, పార్ట్ టైం సిబ్బంది, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడంలో న్యాయపరమైన చిక్కులు అడ్డంకులు ఏమీ లేవని,అన్నారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు దీనికి ఉదాహరణ అని కావున ప్రభుత్వం పరిధిలో వివిధ శాఖల్లో పని చేస్తున్నా అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం , కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగు లకు కాంట్రాక్టు పద్ధతిలో తీసుకురావాలని, పార్ట్ టైం ఉద్యోగులను అవుట్సోర్సింగ్ లో తీసుకు రావాల్సిన అవసరం ఉందని ఈ పద్ధతులు పాటించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని, అన్నారు. ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్ట్ - అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమ పద్ధతిలో రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం చూపడం తగదని రెగ్యులర్ ఉద్యోగులకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కల్పించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం పరిధిలోని వివిధ శాఖల్లో ని కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ , పార్ట్ టైం సిబ్బంది అందరూ ఒక తాటిపైకి వచ్చి తమ సమస్యల పరిష్కారానికై రోడ్డు పైకి వచ్చి ఉద్యమాలు చేయవలసి ఉంటుందని , అన్ని శాఖల్లోని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, పార్ట్ టైం సిబ్బంది అందరూ దీనికి సిద్ధంగా ఉన్నారని ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వం కాంట్రాక్టు అవుట్సోర్సింగ్, పార్ట్ టైం సిబ్బంది పట్ల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని వారు పత్రికాముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# లచ్చన్నపాలెంలో మేలుకొలుపు

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండ లం లచ్చన్నపాలెం గ్రామంలో మేలు కొలుపులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పెద్దలు, యువత ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతీ రోజూ సీతా రాముల వారిని ఊరేగిస్తూ భజనలు చేస్తూ పాటలు పడుతున్నారు. నెల గంట ప్రారంభం నుంచి భోగి వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారితో పాటు గోవులను ఊరేగిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు.



మేలుకొలుపు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# నూతన సంవత్సర వేడుకలు రద్దు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : రానున్న కరోనా, ఒమిక్రాన్ కారణంగా నూతన సంవత్సర వేడుకలను రద్దు చేసుకుంటున్నట్లు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మాడుగుల శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడును జిల్లాస్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాడుగుల నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం సభ్యులు, నియోజకవర్గ ప్రజలు, పత్రికా విలేకరులు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ విషయమే ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన కోరారు.

# చెత్తపన్ను అని ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారు

## రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వ పాలన గాడి తప్పి, ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే దాని నుండి బయటపడేందుకు ప్రజలపై అడ్డూ అదుపులేని భారం మోపడానికి వైసీపీ ప్రభుత్వం సిద్ధపడుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆరోపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ 30 నెలల కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇదీ కాక పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు, కరెంటు బిల్లులతో ప్రజల జీవన విధానం ఆగమ్య గోచరంగా తయారైందని గంటా నూకరాజు అన్నారు. ఇదిలా ఉంటె ఇప్పుడు ఓటీఎస్ అని, చెత్తపన్ను అని ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారని అన్నారు.

ప్రజల నెత్తిన రోజుకో పన్నుతో భారం మోపి ప్రజల జీవన విధానాన్ని అల్లకల్లోలం చేస్తున్న ఇలాంటి ప్రభుత్వాన్ని నేనెప్పుడూ చూడలేదని ఎద్దేవా చేశారు.

ఇంటికి చెత్తపన్ను కట్టాలి.వారికి ఏదైనా చిన్న దుకాణం లాంటిది ఉంటే దానికి కూడా పన్ను కట్టాలి ఒక సామాన్యుడు ఇన్ని రకాల పన్నులతో ఎలా బ్రతుకుతారని గంటా నూకరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామికి విశేష పూజలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఎన్‌హెచ్-5 సూర్యనగర్లో వేంచేసిఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు ఆలయ అర్చకులు ఏ శ్రీకాంత్ ఆచార్యులు ఏ శ్రీహర్ష శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో విశేష పూజలు నిర్వహించారు శ్రీ స్వామి వారిని గజమాలతో అలంకరించి సింధూరఅర్చన శ్రీరామఅష్టోత్తరం నిర్వహించి ధూప దీప నైవేద్యం దివ్య మంగళహారతి మంత్రపుష్పం సమర్పించారు ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పరిసర వాసులు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు శ్రీరామ నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది.

## నూతన రక్తపరీక్ష కేంద్రం ప్రారంభం

అరకులోయ (విజయభాను న్యూస్) : గిరిజన ప్రాంతంలో సీజనల్ అనారోగ్యాలతో బాధ పడుతున్న గిరిజన ప్రజలు వారి రోగ నిర్ధారణ పరీక్షలు కొరకు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ వినోద్ నూతనంగా నిర్వహించనుండగా, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ బిపలువురు వైసిపి శ్రేణులతో కలిసి రిబ్బన్ కట్ చేసి రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు.

# మండల తెలుగు యువత అధ్యక్షులుగా పైల చిన అక్కునాయుడు

## మాజీ మంత్రి బండారుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నాయుడు



పరవాడ (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ యువజన విభాగం అధ్యక్షుడుగా పైల చిన అక్కునాయుడు ను పార్టీ మంగళవారం నియమించింది. నా మీద నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తికి పాదాభివందనం చేస్తూ తనను వెనకనుండి అనునిత్యం ప్రోత్సహిస్తున్న మిత్రులు యువ నాయకుడు టీడీపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడుకు ప్రత్యేక ధన్య వాదాలు, తెలియజేసారు.తన రాజకీయ ఆరంగేట్రానికి ముఖ్య భూమిక పోషించిన టీడీపి సీనియర్ నాయకులు,పెద్దలు పైలా సన్యాసిరావు మాస్టారు కి కృతజ్ఞతలు తెలుపుతూ, మండలంలో టీడీపి సీనియర్ నాయకులు పెద్దలు మాజీ జెడ్పీటీసి సభ్యులు పైలా జగన్నాధరావు, మాజీ ఎంపీపి మాసవరపు అప్పలనాయుడు, జెడ్పిటిసి అభ్యర్థి అట్టా సన్యాసి అప్పారావు, పార్టీ నూతన అధ్యక్షుడు వియ్యపు చిన్న, మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియ జేశారు. పెద్దల నమ్మకాన్ని ఒమ్ము కానియ కుండా మండ లంలో యువతని, పెద్దలను కలుపుకొని గౌరవించుకుంటూ పార్టీ బలో పేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా పైల చిన అక్కునాయుడు తెలిపారు.

# కుటుంబ కలహాలతో ఆత్మహత్య

భీమునిపట్నం (విజయభాను న్యూస్): భీమునిపట్నం మండలం ,కాపులుప్పాడ పరిధిలో ఒక వ్యక్తి కుటుంబ కలహాలతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భీమిలి పోలీసులు కథనం ప్రకారం కాపులుప్పాడ పరిధి రెడ్డీలపాలెం గ్రామానికి చెందిన ఉప్పాడ రామకృష్ణ(39) ట్రాక్టర్ నడుపుతూ జీవనంసాగిస్తున్నాడు. కాగా ఆయన భార్య ఇంకొక చోట పనిచేస్తుంది. ఈయనకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె ఆసుపత్రిలో పనిచేయగా, చిన్న కుమార్తె చదువుకుంటుంది. అయితే సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రామకృష్ణ ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. పని ముగించుకుని మృతుడి భార్య ఇంటికివచ్చి చూసేసరికి అప్పటికే మృతి చెంది ఉండడంతో పోలీసులుకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఆమె ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందించండి

## ఏయూను సందర్శించిన డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ క్యూప హెడ్ డాక్టర్ బి.ఎం రావు



ఏయూ (విజయభాను న్యూస్) :ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కోరారు. వీసీ తన కార్యాలయంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీ ఎమర్జింగ్ మార్కెట్స్ క్యూఏ విభాగాధిపతి డాక్టర్ బి.ఎం రావుతో సమావేశమయ్యారు. ఏయూలో ఎమ్మెస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అందించాలని వీసీ కోరారు.

ప్రతిభావంతులైన విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రవేశం సాధిస్తారని, వీరికి పరిశ్రమలో ప్రత్యక్ష శిక్షణ అందించడం వలన వారిలో నైపుణ్యాలు మెరుగవుతాయన్నారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీస్ ప్రరిశ్రమలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందించే దిశగా చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎం రావును వర్సిటీ తరపున సత్కరించారు.

# ఏయూను సందర్శించిన అమెరికా ఆచార్యుడు

## విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఏయూకు ఆహ్వానం

ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికాలోని వెల్‌డన్ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కొర్రపాటి రఘు సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి విజిటింగ్ ప్రొఫెసర్‌గా కొర్రపాటి రఘును ఆహ్వానించారు.

తాను చదువుకున్న విశ్వవిదాయలయం నుంచి తనకు ఇటువంటి ఆహ్వానం ఇవ్వడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కొర్రపాటి రఘు పేరుమీద చెయిర్ ప్రొఫెసర్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఏర్పాటు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి, విద్యార్థి కేంద్రంగా చేస్తున్న నూతన పనుల ప్రగతిని వీసీ వివరించారు. కార్యక్రమంలో ఏయూ ఓఎస్‌డి ఆచార్య వి.క్రిష్ణమోహన్ పాల్గొన్నారు. అనంతరం కొర్రపాటి రఘును వర్సిటీ తరపున సత్కరించారు.



కొర్రపాటి రఘును సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

# జనవరి 5న ఏపిసెట్ రెండో దశ సర్టిఫికేట్ల పరిశీలన

## ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాసరావు



ఏయూ (విజయభాను న్యూస్): రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ 2021లో అర్హత సాధించిన విద్యార్థుల రెండో దశ సర్టిఫికేట్ల పరిశీలన జనవరి 5వ తేదీన నిర్వహిస్తామని ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ విద్యార్హతలు తెలియజేసే సర్టిఫికేట్లతో విశాఖపట్నంలోని పెదవాల్తేరులోని ఏయూ ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు.

# ప్రజా ఆగ్రహ సభ కు జెండా ఊపి బస్సులను ప్రారంభించిన భాజపా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న ప్రజా ఆగ్రహ సభ కు విశాఖ నుంచి బయలుదేరిన కార్యకర్తల బస్సులను బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి ప్రేమ కుమారి గారు, జిల్లా కార్యదర్శి ధానేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత, పద్మ, మండల అప్పారావు, నాగరాజు, శైలజ, గిరిజ మొదలగు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న ప్రజా ఆగ్రహ సభ కు విశాఖ జిల్లా నుండి అనేక మంది కార్యకర్తలు బస్సు ,ట్రైన్, కారులు మొదలగు విధాలుగా అనేక మంది కార్యకర్తలు బయలుదేరడం జరిగిందని ఈ యొక్క ప్రజా ఆగ్రహ సభ ద్వారా వైసీపీ ప్రభుత్వ చర్యలను ఎండగడతామని ప్రజలకు అవగాహన కల్పించి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు, ఆంధ్రప్రదేశ్ యువతకు విద్య, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు విడిపోయిన ఆంధ్రప్రదేశ్ లో మౌలిక సదుపాయాల కల్పనకు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడటం అనివార్యమని రాబోవు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయడం జరుగుతుందని తెలియజేసారు.




# పేదల ఆరోగ్య రక్షణే సీఎం లక్ష్యం

## ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : పేదల ఆరోగ్య రక్షణే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి అన్నారు . మంగళవారం స్థానిక పి హెచ్ సి నుండి వై ఎస్ ఆర్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి శస్త్ర చికిత్సకు 15 మందిని విశాఖ రీజనల్ ఐ సెంటర్ కు పంపించారు . ఈ కార్యక్రమంలో కో ఆప్సన్ జడ్పీటిసీ నర్మాల కుమార్ , సర్పంచ్ కూండ్రపు విమలా నాయుడు , వైద్యాధికారిణి బి ఆలేఖ్య , సి హెచ్ ఒ వేణుగోపాల్ , ఆప్తోమిలిక్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి, పిహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడపాలలో చురుగ్గా సర్వే

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం తాడపాల గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో పట్టాలు పంపిణీకి సర్వే చేపడుతున్నారు. గ్రామంలో 166 సర్వే నెంబర్లలో ఉన్న 650 ఎకరాల భూమికి సర్వే పూర్తి చేశారు.

సరిహద్దుల నిర్ధారణ పూర్తయిన తర్వాత సర్వే రాళ్లను ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. అనంతరం ప్రభుత్వ పట్టాలు పంపిణీ అందజేయన్నుట్లు తెలిపారు.

# ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 68వ వార్షిక సర్వసభ్య సమావేశం లో క్రీడాకారులకు 10 లక్షల నగదు పురస్కారాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 68వ వార్షిక సర్వసభ్య సమావేశం లో క్రీడాకారులకు 10 లక్షల నగదు పురస్కారాలు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 68వ వార్షిక సర్వసభ్య సమావేశం మంగళవారంరుషికొండ వద్ద గల రాడిసన్ బ్లు రిసార్ట్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గత సంవత్సరంలో జరిగిన వివిధ మ్యాచ్ ల గురించి చర్చించడం జరిగింది. అందులో భాగంగా ఔత్సాహిక క్రీడాకారులకు 10 లక్షల రూపాయల చెక్కులకు వారికీ అందజేయడం జరిగింది. ప్రస్తుత సీజన్‌లో రాణించిన ఆటగాళ్లకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి.శరత్ చంద్ర రెడ్డి ఘనంగా సత్కరించారు. భారతదేశం తరపున న్యూజీలాండ్ లో టెస్ట్ మ్యాచ్ ఆడినందుకు కే ఎస్ భరత్ కు - రూ.5 లక్షలు, ప్రస్తుతం ఆసియా కప్ టోర్నమెంట్‌లో 19 సంవత్సరం లోపు పురుషుల విభాగంలో వైస్ కెప్టెన్ గా ఎన్నికైన ఎస్ కె. రషీద్ కు - రూ.3 లక్షలు, విజయవాడలో జరిగిన సీనియర్ ఉమెన్ ఛాలెంజర్ ట్రోఫీ మ్యాచ్‌లలో ఆడినందుకు ఝాన్సీ లక్ష్మి కు - రూ.1 లక్ష, విజయవాడలో జరిగిన సీనియర్ ఉమెన్ ఛాలెంజర్ ట్రోఫీ మ్యాచ్ లలో ఆడినందుకు బి.అనూష కు - రూ.1 లక్ష అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వీవీఎస్ఎస్ కే కే యాచేంద్ర, కోశాధికారి,ఎస్ ఆర్ గోపినాథ రెడ్డి, , వై.వేణుగోపాలరావు, డిసిఓ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మెంబెర్ ఎం ఎస్ కె ప్రసాద్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం వి శివారెడ్డి, మెంబర్లు మొహమ్మద్ ఎఫ్. రెహమాన్, సభ్యురాలు అనురాధ నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ లోని సభ్యులందరూ -గ్రౌండ్, డాక్టర్ వైఎస్ఆర్ ఏసిఏ - విడిసి ఏ క్రికెట్ స్టేడియం, పోతినమ్మల్లయ్య పాలెం, విశాఖపట్నం లోని 27-12-2021న ఏ సి ఏ ప్రెసిడెంట్స్ మరియు ఏ సి ఏ ట్రెజరర్స్ మధ్య జరిగిన స్నేహపూర్వక 20 క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. ఈ మ్యాచ్ ఒక ముఖ్యమైన మ్యాచ్ లాగా చాలా పోటీ తత్వంతో సాగింది మరియు పాల్గొన్న వారందరూ ఎంతో ఉత్సాహంతో ఆడి ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేసారని అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, పి.శరత్ చంద్ర రెడ్డి అన్నారు.




# విభిన్న ప్రతిభావంతులకు రూ.60 లక్షల విలువైన ఉపకరణాలను అందజేస్తున్నాం

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుక్కిపాటి



గుడివాడ (విజయభాను న్యూస్) : గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ పట్టణం, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని విభిన్న ప్రతిభావంతులకు రూ.60 లక్షల విలువైన ఉపకరణాలను అందజేస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్ చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని కైకాల పురపాలక కళామందిరంలో విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన ఉపకరణాల ఎంపిక, గుర్తింపు శిబిరానికి అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలో 102 మంది విభిన్న ప్రతిభావంతులకు వినికిడి పరికరాలు, 78 మందికి బ్యాటరీతో నడిచే మూడు చక్రాల బండ్లు, 68 మందికి ట్రై సైకిళ్ళు, 41 మందికి వీల్చైర్లు, నలుగురికి ఎలక్ట్రికల్ కేన్లు, 11 మందికి ఎంఆర్ కిట్లు, 27 మందికి ఇతర పరికరాలు, 50 మందికి కృత్రిమ అవయవాలను అందజేయడం జరుగుతుందన్నారు. కృత్రిమ అవయవాలకు సంబంధించిన కొలతలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా ఉపకరణాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. ఈ శిబిరాల్లో ఎంపికైన విభిన్న ప్రతిభావంతులకు తర్వాత నిర్వహించే శిబిరాల్లో ఉపకరణాలను అందజేయడం జరుగుతుందన్నారు. మూడు చక్రాల సైకిళ్ళు, చక్రాల కుర్చీలు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు, అంధుల కర్రలు, పాఠ్యాంశాల పరికరాలు, కృత్రిమ అవయవాలు, కాలిపర్స్ వంటి ఉపకరణాలను విభిన్న ప్రతిభావంతులు అవసరం మేరకు తయారు చేసి పంపిణీ చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అర్హులైన దివ్యాంగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను కూడా పంపిణీ చేస్తోందన్నారు. మంత్రి కొడాలి నాని నాయకత్వంలో గుడివాడ నియోజకవర్గంలో ఉపకరణాల పంపిణీకి నిర్వహించిన ఎంపిక, గుర్తింపు శిబిరంలో 381 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. వీరందరికీ ఉ పకరణాలు అందేలా చూస్తామని దుక్కిపాటి శశిభూషణ్ చెప్పారు. వికలాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బీ రామ్కుమార్ మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ పట్టణం, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల నుండి పెద్దఎత్తున విభిన్న ప్రతిభావంతులు ఎంపిక, గుర్తింపు శిబిరానికి వచ్చారని, వీరందరికీ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

# సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు మరో అవకాశం

## అరకు ఎంపీ మాధవి



కార్యక్రమంకు హాజరైన ఎంపీ మాధవి

కొయ్యూరు (విజయభాను న్యూస్): అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని గిరిజన ప్రాంత లబ్ధిదారులు కంగారు పడొద్దని, అటువంటి వారికి మరో అవకాశాన్ని కూడా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కల్పిస్తుందని అరకు ఎంపి గొడ్డేటి మాధవి తెలిపారు. మంగళవారం విశాఖ కలెక్టరేట్ ఆఫీస్లో గ్రామ వార్డు వాలంటీర్లు సచివాలయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుపరుస్తున్న, వైయస్సార్ చేయూత, వైయస్సార్ సున్నా వడ్డీ పథకాలలో భాగంగా అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా పథకాలు అందని లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమంలో హాజరై జిల్లాలో వైయస్సార్ చేయూత ద్వారా 24వేల 502 మహిళలకు 45,94,00,000రూపాయలు, 60 స్వయం సహాయక సంఘాలకు వైయస్సార్ ఆసరా పథకం ద్వారా 612 మంది మహిళలకు 25,82,000రూపాయలు, జిల్లా సమైక్య 1183 స్వయం సహాయక సంఘాలకు వైయస్సార్ సున్నా వడ్డీ ద్వారా లబ్ది 59,31,027చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజల తరపున ముందుగా ఏపీ సీఎం వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిరిజన మారుమూల ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరాలంటేనే గగనమైన రోజుల్లో, గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మారుమూల ప్రాంతాలు సైతం సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించిన ఘనత ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందుతుందన్నారు. ఏటా జూన్, డిసెంబర్ మాసాల్లో ఈ విధంగా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, విశాఖ జిల్లా మేయర్ గొల్లగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ జి.లక్ష్మిషా, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కేకే.రాజు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రాధాకృష్ణకు ఎటువంటి హాని జరగకుండా చర్యలు తీసుకుంటాం

- టీడీపీ హయాంలోని ఆ పరిస్థితులు పునరావృతం కావు
- రెక్కీ, దాడులు చేయాలనే నిర్ణయాల్ని వెనక్కి తీసుకోవాలి
- లేదంటే సీఎం జగన్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



తాడేపల్లి (విజయభాను న్యూస్) వంగవీటి రాధాకృష్ణకు ఎటువంటి హాని జరగకుండా అన్ని చర్యలూ తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. రాత్రి తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద మీడియా పాయింట్ మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. నా తమ్ముడు వంగవీటి రాధాకృష్ణతో కలిసి గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు మండలం చినగొన్నూరు గ్రామంలో జరిగిన వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నానని చెప్పారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ తనకు హాని తలపెట్టే కార్యక్రమాలు కొంత మంది చేస్తున్నారని, రెక్కీ కూడా నిర్వహించారని చెప్పారన్నారు. ఈ విషయాన్ని సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళానని తెలిపారు. దీనిపై పూర్తి విచారణ జరపాలని ఇంటిలిజెన్స్ డీజీని సీఎం జగన్ ఆదేశించారని చెప్పారు. వంగవీటి రాధాకృష్ణకు టూ ప్లస్ టూ గన్మెన్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రాధాకృష్ణ దగ్గర ఇంకేదైనా సమాచారం ఉంటే ప్రభుత్వం, పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో ఏ వ్యక్తికైనా హాని కలుగుతుందన్న భావన ఉంటే వెంటనే తెలియజేయవచ్చన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో వంగవీటి మోహనరంగా అత్యంత పాశవికంగా హత్యకు గురయ్యారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అటువంటి పరిస్థితులు పునరావృతం కావని చెప్పారు. వంగవీటి రాధాకృష్ణ తగిన ఆధారాలతోనో లేక తనకు వచ్చిన అనుమానంతోనో మాట్లాడినప్పటికీ సీఎం జగన్మోహనరెడ్డి వెంటనే స్పందించి గన్ మెన్లను ఏర్పాటు చేశారన్నారు. వంగవీటి రాధాకృష్ణపై రెక్కీ నిర్వహించడం, దాడులు చేయాలని నిర్ణయించుకుంటే వాటన్నింటినీ వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. గుడివాడ నియోజకవర్గంలో రంగా విగ్రహావిష్కరణ అనంతరం పశ్చిమగోదావరి జిల్లాలో కూడా పలు విగ్రహాలను ఆవిష్కరించేందుకు రాధాకృష్ణ వెళ్ళిపోవడం జరిగిందన్నారు. ఆ తర్వాత రెక్కీ నిర్వహించిన వ్యవహారంపై రాధాకృష్ణతో ఫోన్లో కూడా మాట్లాడానని చెప్పారు. రాధాకృష్ణ కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి అనుమానాలు ఉన్నా వెంటనే ప్రభుత్వానికి, పోలీసులకు తెలియజేయాలని సూచించారు. రాజకీయాల్లో రాధాకృష్ణకు ఓనమాలు నేర్పి చేయి పట్టుకుని నడిపించే పరిస్థితి లేదన్నారు. వంగవీటి మోహనరంగాకు మొదటి నుండి అభిమానిగా, ఆయన విగ్రహాల ఏర్పాటు, రంగా పేరు మీద జరిగే ప్రతి కార్యక్రమంలోనూ తాను పాల్గొంటూ వస్తున్నానన్నారు. గుడివాడ నియోజకవర్గంలో జరిగిన వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించి మాత్రమే రాధాకృష్ణకు, తనకు మధ్య చర్చ జరిగిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని తాను కోరలేదని, రాధాకృష్ణ కూడా వస్తానని చెప్పలేదన్నారు. రాజకీయాల్లో కొనసాగుతున్న విభిన్నమైన వ్యక్తులు కలిసినపుడు వారి గురించి పత్రికల్లో, మీడియాలో ఒక్కోసారి ఊహాగానాలు వస్తుంటాయని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వంగవీటి రాధాకృష్ణ రావాలనుకుంటే ఆయనే చెబుతారని, వెంటనే ఆ విషయాన్ని సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నాకు రాధాకృష్ణ మిత్రుడని, గుడివాడ నియోజకవర్గంలో జరిగిన రంగా విగ్రహావిష్కరణలో కలిశామని, దానికి ఎటువంటి రాజకీయ ప్రాధాన్యతా లేదని మంత్రి కొడాలి నాని స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమ యాత్రకు విశేష స్పందన

## ఎమ్మెల్యే అధీప్‌రాజ్‌కు వాడ చీపురుపల్లి ప్రజలు బ్రహ్మారధం



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలంలో స్థానిక పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ మూడోవ రోజు వాడ చీపురుపల్లి గ్రామం నుండి ప్రారంభించారు..ఎమ్మెల్యేకి వాడ చీపురుపల్లి గ్రామ ఎంపీటీసీలు బూస అప్పలరాజు,గెడ్డం పుష్ప చందరరావు, పిఏసిఎయస్ చైర్మన్ బురద రాజు ,కన్వీనర్ కూండ్రపుతాతాజీ ఘన స్వాగతం పలికారు.. అనంతరం వాడ చీపురుపల్లి పంచాయతీ లో ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ గారు 1 కోటి 39 లక్ష ల రూపాయల తో పలు అభివృద్ధి పనులు కు శంకుస్థాపన చేసి ప్రారంభించారు హై స్కూల్ ప్రారంభోత్సవం 67.69 లక్షలుతో చేసారు.డిజిటల్ లైబ్రరీ భవనం 16 లక్షలుతో శంకుస్థాపనచేసారు.బల్క్ మిల్క్ సెంటర్ భవనం శంకుస్థాపన 15.74 లక్షలు చేసారు. నాడు-నేడు నిధులు తో పాఠశాల మరమ్మతులు చేపట్టిన భవనం ప్రారంభోత్సవం 17.82 లక్షల తో ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది...తదనంతరం ఎమ్మెల్యే వాడ చీపురుపల్లి గ్రామాల్లో పాదయాత్ర చేశారు. అనంతరం గ్రామ సచివాలయం లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం(ఒటీయస్ ) రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లిమెంట్ సభ్యురాలు మతి బి.వి సత్యవతి గారు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం బహిరంగ సభ లో బి.వి సత్యవతి మాట్లాడుతూ మహిళల కోసం జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ప్రవేశపెట్టినట్టు శ్రీ మతి బి.వి సతవతి గారు అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆస్తిలో హక్కు లభించినట్లు తెలిపారు. ఎందుకంటే ఇంతకుముందు ప్రభుత్వాలు ఇచ్చే ఇళ్లకు పట్టాలు ఉండేవి కావు. అవి ఎవరికి విక్రయించడానికి ఉండేవి కావు, ఆడపిల్లలకు ఇందులో హక్కు ఉందని చెప్పడానికి ఉండేది కాదని అన్నారు. అందుకే ఈరోజున మీకిచ్చిన ప్రభుత్వ స్థలానికి పట్టా ఇచ్చి, సంపూర్ణ గృహ హక్కుగా మార్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తోందని అన్నారు.ఇంకా జగనన్న చేయూత పథకం ద్వారా మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు, వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అవకాశాలు కల్పిస్తున్నారు. జగనన్న ఆడపిల్లలకి సొంత అన్నలా, మేనమామలా చదివిస్తున్నాడని అన్నారు.మన పెందుర్తి నియోజకవర్గంలో ఈ పథకానికి 20 వేల 318 అర్హులని తెలిపారు. మీ అప్పు ఉన్నా సరే, మీరు రిజిస్ట్రేషన్ చేసుకుంటే మీ పేరు లేదా మీ భార్య పేరుమీదకి ఇళ్ల పట్టా వచ్చేస్తుందని అన్నారు. ఒకవైపు నుంచి చంద్రబాబు అలా చేయకండి, నేను వచ్చాక ఇచ్చేస్తాను అంటున్నాడు. మరిన్నేళ్లు పరిపాలించినప్పుడు ఆ బుద్ధి ఏమైంది? అని ప్రశ్నించారు. జగనన్న ఏం చేసినా మోకాలడ్డు పెట్టడం తప్ప ఆయన చేసేదేమీ లేదు. ఆయనకి, ఆయన విధానాలకి కాలం చెల్లిపోయిందని విమర్శించారు. అనంతరం ఒటియస్ పథకం లో రుణ విముక్తి లైన లబ్ధిదారులకు గృహ ఇంటి యొక్క దస్తవేజులు ను ఎంపి చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లో నియోజకవర్గ ఇంఛార్జి అన్నం రెడ్డి అజయ్ రాజ్ ,ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి , పరవాడ జడ్పిటీసి పైల సన్యాసిరాజు , రాష్ట్ర సి.ఈ. సి సభ్యులు పైల శ్రీనివాసరావు , వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు,

పెందుర్తి ఎంపీపీ ముదపాక నాగమణి అంజి, జడ్పీటీసీ ఉప్పిలి దేవి కనకరాజు, సబ్బవరం వైస్ ఎంపీపీ చిరికి దేవుడు, 85 వార్డు ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, మాజీ అర్ ఇసియస్ ఛైర్మన్ చల్ల కనకరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు,తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను , పెద ముసిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు,పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు, కన్నూరు సర్పంచ్ గొల్లివిల్లి కృష్ణవేణి, నాయుడు పాలెం సర్పంచ్ కుండ్రాపు



వరలక్ష్మి సీతారామయ్య, పెందుర్తి ఎంపీపీ ముదపాక నాగమణి అంజి, జడ్పీటీసీ ఉప్పిలి దేవి కనకరాజు, సబ్బవరం వైస్ ఎంపీపీ చిరికి దేవుడు, 85 వార్డు ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, పరవాడ,సబ్బవరం, పెందుర్తి ఎమ్ అర్ ఒ లు, ఎంపిడిఒలు లు,అధికారులు, పేదముషిడివాడ ఎం.పి.టి.సి అభ్యర్థి నందవరపు శ్రీను,కన్నూరు ఎం.పి.టి.సి గొల్లివిల్లి శ్రీనివాస్, ముత్యాలమ్మపాలెం ఎంపీటీసీ అరిజిల్లి దేవి రవి, తిక్కవాన్నిపాలెం, నాయుడు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బండారు కృష్ణబాబు, వాడచీపురిపల్లి 1 ఎంపీటీసి లు బూస అప్పలరాజు ,గెడ్డం పుష్ప చందరవు, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, వై.సి.పి నాయకులు కుండ్రపు తాతజి , పైల సత్యనారాయణ(బొబ్బిలి), పరవాడ మండల ముఖ్య నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకుడికి నివాళులు

భీమునిపట్నం (విజయభాను న్యూస్): సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్మిక సంఘం కాంగ్రెస్ నాయకుడు కొండపు ముత్యాలు కు కాంగ్రెస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్మికసంఘం అధ్యక్ష,కార్యదర్శులు జె.వి కైలాష్ రెడ్డి , దల్లి అప్పలరెడ్డి లు మాట్లాడుతూ ఆయన మంచి వ్యక్తనీ, కార్మికులకు సేవ చేసే మంచి గుణం ఉన్న వ్యక్తి గనుక మంచి పేరు సంపాదించుకున్నారనీ అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిట్టివలస జూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ ఎం.ఆదినారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పలరెడ్డి, ఆఫీస్ బేరర్స్ సి.హెచ్ ఆదిరెడ్డి, బోర రామారావు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# గుమ్మలక్ష్మీపురంలో గిరిజన ధార్మిక సేవ

## - అటవీ ప్రాంతంతో విశాఖ శారదా పీఠానికి ప్రత్యేక అనుబంధం
## - అటవీ పుత్రులకు రగ్గులు పంపిణీ చేసిన స్వామీజీ



విజయనగరం/జీఎల్ పురం(విజయభాను న్యూస్) : విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన గిరిజన ధార్మిక సేవ విజయనగరం ఏజెన్సీ నుంచి ప్రారంభమైంది. పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి గిరిజన ధార్మిక సేవకు శ్రీకారం చుట్టారు. గుమ్మ లక్ష్మీపురం సమీపంలోని తాడికొండ గిరిజన గ్రామంలో మంగళవారం రగ్గులు పంపిణీ చేశారు. అటవీ ప్రాంతాలతో విశాఖ శ్రీ శారదా పీఠానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్వామీజీ గుర్తు చేసుకున్నారు. నిస్వార్థమైన భక్తికి గిరిజనులు నిదర్శనంగా నిలుస్తారని చెప్పారు. చలి తీవ్రత అధికంగా ఉన్న కారణంగా అటవీ ప్రాంతాల్లో వృద్ధులకు పిల్లలకు రగ్గులు పంపిణీ చేయాలని పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి సంకల్పించినట్లు చెప్పారు. విజయనగరం ఏజెన్సీలో ప్రారంభమైన గిరిజన ధార్మిక సేవ విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలు, ఒడిశా రాష్ట్రంలోని పలు గిరిజన గ్రామాల్లో కూడా చేపడుతున్నామని వివరించారు. గిరిజన ధార్మిక సేవ కార్యక్రమం ఐదురోజుల పాటు కొనసాగుతుందని స్వాత్మానందేంద్ర స్వామి ప్రకటించారు.





# ఫిన్‌టెక్ కంపెనీకి గీతం విద్యార్థుల ఎంపిక

## గీతంలో 1000 దాటిన ప్రాంగణ నియామకాలు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్ కోర్సులను అభ్యసిస్తూ ఆఖరి ఏడాది లోకి ప్రవేసించిన విద్యార్థులు ప్రముఖ కంపెనీలు నిర్వహిస్తున్న ప్రాంగణ నియామకాలలో దూసుకుపోతున్నారు. గత నెల రోజులుగా వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 1000 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ సి.ఎ.శ్రీరామ్ మంగళవారం తేది:28-12-2021న వెల్లడించారు.

తాజాగా ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ పెన్నట్ టెక్నాలజీస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 7 సైన్స్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన వెల్లడించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో బిసిఎ, బిఎస్సీ కంప్యూటర్స్, ఎమ్‌సిఎ, ఎమ్మెస్సీ డేటా సైన్స్ అభ్యసిస్తున్న ద్యార్థులను ఆన్‌లైన పరీక్ష, గ్రూఫ్ డిష్కసన్, వ్యక్తిగత ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్.రౌండ్ ద్వారా సంస్థ ఎంపిక చేసుకుందన్నారు.

ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ. 3.6 లక్షల వార్షిక వేతనం లభించనున్నదని తెలిపారు. మరికొన్ని సంస్థలు గీతం విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే ప్రాంగణ నియామకాలు జరపడానికి ఆసక్తి కనబరిచాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్ కోడింగ్ శిక్షణ, ఇంటర్వ్యూలను ఎదుర్కొనే సామర్థ్యం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వటం పెద్దఎత్తున ప్రాంగణ నియామకాలకు ఎంపిక కావడానికి ఉపయోగపడుతోందన్నారు. ఎంపికైన విద్యార్థులును గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అభినందించారు.

# ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో రాజనాల పూర్ణకు 'స్వర్ణపతకం'

గాజువాక : (విజయభాను న్యూస్): ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో రాజనాల పూర్ణకు "స్వర్ణపతకం" దక్కింది. విశాఖ జిల్లా అనకాపల్లి ప్రాంతానికి చెందిన రాజనాల పూర్ణ వేల్పుల వీధి లో శ్రీ రామ దేవ వ్యాయామసంఘంలో శిక్షణ పొంది పవర్లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించింది.

ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో స్వర్ణ పతకం సాధించిన రాష్ట్ర క్రీడాకారిణి రాజనాలపూర్ణకు మంగళవారం పలువురు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆమె కోచ్ గుంప్రపు లీల అంతర్జాతీయ స్థాయికి తీర్చి దిద్దడం స్ఫూర్తి దాయకమని ఆ స్ఫూర్తితో మరింత మంది క్రీడలలో రానించాలని పలువురు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో వ్యాయామ సంఘ అధ్యక్షులు బోద్ధపు ప్రసాద్, కార్యదర్శి నల్లల శ్రీనివాస్ రాజు, కోశాధికారి నానేపల్లి రవి. కార్యవర్గ సభ్యులు క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు.



# స్వచ్ఛతలో ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా

-65 వ వార్డులో కమిషనర్ లక్ష్మీశ సుడిగాలి పర్యటన
-ప్రతి సమస్యను క్షుణ్ణంగా వివరించిన కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు



గాజువాక (విజయభాను న్యూస్ ): విశాఖ నగరాన్ని స్వచ్ఛతలో ఆదర్శ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతానని జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ తెలిపారు.65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు విజ్ఞప్తి మేరకు ఆయన మంగళవారం వార్డులో సుడిగాలి పర్యటన చేశారు.బీసీ రోడ్డు,కె ఎల్ రావు నగర్ గెడ్డ,రాజీవ్ ఇండోర్ స్టేడియం,స్విమ్మింగ్ పూల్(ఈత కొలను)లో సమస్యలను కార్పొరేటర్ కమిషనర్ కు వివరించారు.ఈ సందర్భంగా పలు చోట్ల మొక్కలు నాటారు,స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పాలవర్గంలో ఉన్న కార్పొరేటర్లంతా ఆయా వార్డుల్లోని సమస్యలపై పూర్తి అవగాహనతో కౌన్సిల్ లో మాట్లాడుతున్నారని చెప్పారు.65వ వార్డులో ప్రధాన సమస్యలపై పాత్రుడు అనేక పర్యాయాలు తన దృష్టికి తీసుకువచ్చారని వివరించారు.అనుకున్న పని జరగాలనే పట్టుదల ఉంటే అది ఆచరణ సాధ్యం అవుతుంది అన్నారు. వార్డులో ప్రతి సమస్యను చూశానని వాటన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తడి చెత్త,పొడి చెత్త వేర్వేరుగా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేసి సహకరించాలని కోరారు.గెడ్డలు,కాలువల్లోని పూడికను ఎప్పటికప్పుడు తీసేలా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీధర్,ఇంజినీరింగ్,పట్టణ ప్రణాళిక,రెవెన్యూ,ప్రజారోగ్య శాఖ అధికారులు,ఆయా కాలనీ వాసులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ ను కార్పొరేటర్ నరసింహ పాత్రుడు దుస్సాలువాతో సత్కరించారు.




# వై.యస్.ఆర్ వాహన మిత్ర పథకంలో విశాఖ కు ప్రధమ స్థానం



కంచరపాలెం : వై.యస్.ఆర్ వాహన మిత్ర పథకంలో విశాఖ కు ప్రధమ స్థానం లభించిందని విశాఖ రవాణాశాఖ ఉప కమిష నర్ రాజారత్నం మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆటో, టాక్సీ , మాక్సి వాహన యజమానులుకు ఆర్థిక సహాయం కింద అందజేస్తున్న పది వేల రూపాయలు 2021-2022 సంవత్సరానికి గాను విశాఖ జిల్లాలో ఈ ఏడాది మొదటి విడతలో జూన్ , జులై నెలలో 34,778 లబ్ధిదారులకు 34.77 కోట్లు ఆర్థిక సహాయం అందించగా రెండవ విడతగా మంగళవారం కొత్తగా 635 మంది లబ్ధిదారులకు 63.50 లక్షలు , మొత్తం 35 , 413 మంది లబ్ధిదారులకు 35.41 కోట్లు ఆర్థిక సహాయం అందించడంలో విశాఖ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని పెర్కొన్నారు.

ఆయా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు . అర్హులై ఆర్థిక సహాయం అందని లబ్ధిదారులు సంబంధిత గ్రామ / వార్డు సచివాలయంలో సంప్రదించాలని సూచించారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం జగన్ లక్ష్యం

## - ఉత్తర పార్టీ కార్యాలయంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం
## - నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు




సీతమ్మధార (విజయభాను న్యూస్) : ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నదే మన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు అన్నారు.ఈ సందర్భంగా లబ్దిదారులలో కలసి విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్న వారు వుంటే అప్లికేషన్ పెట్టుకోమని ఇదివరకే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి చెప్పారని, ఆ మేరకు అప్లికేషన్ పెట్టుకున్నవారిని పరిశీలన చేసి చెప్పిన మాట ప్రకారం నేడు ఆ ఖాతాల్లో సుమారు 702.62 కోట్లు రూపాయలను జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించి నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ళ లీలావతి & శ్రీనివాస్, పి.ఉషశ్రీ, కంటిపాము.కామేశ్వరి,రెయ్యి వెంకటరమణ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు పీలా వెంకట లక్ష్మి,కె.పి రత్నాకర్,మాజీ కార్పొరేటర్ పోతు సత్యనారాయణ,రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ పిల్లి సుజాత&నూకరాజు, డైరెక్టర్లు రాయుడు శ్రీను, యన్. రవికుమార్,పైడి శ్రీను,ప్రసాద్,ప్రసన్న రెడ్డి,మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఆయన స్టాలిన్ కోసమో, మోడీ కోసమో అనుంటాడు : మంత్రి పేర్ని నాని

అమరావతి: సినిమా టికెట్ల ధరలపై హీరో నాని, సిద్దార్థ్‌లకు మంత్రి పేర్ని నాని కౌంటర్ ఇచ్చారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాట్లాడేవాళ్ళు తెలిసి మాట్లాడుతున్నారో.. తెలియక మాట్లాడుతున్నారో తెలియదు. సెప్టెంబర్‌లో డిస్ట్రిబ్యూటర్‌లు, ఎగ్జిబిటర్లుతో సమావేశం పెట్టాం. ఆ రోజే సినిమా హాళ్ల యజమానులు అనుమతులు, ఫైర్ ఎన్ఓసీ కానీ తీసుకోవడం లేదు. వీటిని రెన్యువల్ చేసుకోమని ఆనాడే చెప్పాము. అయినా అనుమతులు లేకుండా నడిపారు. అనుమతులు తీసుకోని థియేటర్లపైనే చర్యలు తీసుకున్నాం. ఇందులో ఎవరి మీదనో కక్ష ఎందుకు ఉంటుంది.

130 సినిమా హాళ్ల పై చర్యలు తీసుకున్నాము. ఇవన్నీ నిబంధనలు ఉల్లంఘించిన థియేటర్లే. చిత్తూరులో 24, కృష్ణా జిల్లాఓ 12 సీజ్ చేశాము. లైసెన్స్ లేని వాళ్ళు 22 థియేటర్లు మూసేశారు. 83 సీజ్ చేశాం, 23 థియేటర్లపై ఫైన్ వేశాం. జీవో 35ని ఏప్రిల్‌లో ఇచ్చాము. మరి ఈ రోజు ఆ జీవోకి నిరసనగా మూసివేయడానికి నాని ఏ ఊరు లో ఉన్నారో.. ఆయన ఏ కిరాణా కొట్టు లెక్కలు లెక్కపెట్టారో తెలియదు.

మరో నటుడు సిద్దార్థ్ ఎక్కడుంటారు..?. ఆయన చెన్నై లో స్టాలిన్ కోసం మాట్లాడారేమో. సిద్దార్థ్ ఏమైనా ఇక్కడ టాక్సులు కట్టాడా. మా ఇళ్లకి వచ్చి చూసాడా. మేము ఎంత విలాసంగా ఉంటున్నామో. ఆయన స్టాలిన్ కోసమో, మోడీ కోసమో అనుంటాడు. ఎవరి కోసమో నిర్ణయాలు తీసుకోము. ప్రజలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన. మేము హైకోర్టు సూచనలు పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటున్నాం. ఎవరితోనైనా ప్రభుత్వం చర్చలు జరపడానికి సిద్ధంగా ఉంది. ఇండస్ట్రీకి సంబంధించి ఏ సమస్య అయినా వినడానికి మేం సిద్ధం. ప్రభుత్వానికి ఏదో అపాదించి మాట్లాడటం ధర్మం కాదు' అని మంత్రి పేర్ని నాని అన్నారు.

'గతంలో బామ్మర్ది తీసిన సినిమాకి రాయితీ ఇచ్చారని, అదే చిరంజీవి తీసిన సినిమాకి రాయితీ ఇవ్వలేదని చంద్రబాబును ఉద్దేశించి పేర్ని నాని మాట్లాడారు.

కానీ సీఎం జగన్ అందరినీ ఒకేలా చూస్తారని పేర్ని నాని స్పష్టం చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com